
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్
హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి
జనగామ, హబూబాబాద్
ములుగు
ఆదివారం 22 జనవరి 2023



ఎంపడీని కలిసిన స్వేరో మనోజ్

శాయంపేట : హైదరాబాదులోని కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. సత్యనారాయణ ను శనివారం ఆయన చాంబర్లో స్వేరో స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి జిల్లా నాయకులు మారపల్లి మనోజ్ పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ గా పని చేసిన సమయంలో ఇంపాక్ట్ ప్రోగ్రాం ద్వారా యువతకు మంచి సందేశాలిచ్చారు.

ప్రజా సమస్యలకు పాతర...ప్రలోభాల జాతర

సీపీఐఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-ములుగు

ప్రస్తుతం ఎన్నికల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రలోభాలకు పెద్ద పీట వస్తున్నారని సీపీఐఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం మండలంలోని పసర పిఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరభద్రం మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ఎమ్మెల్యేలను ఎంపీలను నాయకులను ఇతర పార్టీల సభ్యులను ప్యాకేజీల పేరుతో బాహాటంగా ఆహ్వానిస్తూ రాజకీయ అనిచ్చితిని సృష్టిస్తూ ప్రజాసమస్యలను విస్మరిస్తున్నారని అన్నారు. ప్రమాదం కరమైన బీజేపీని నివారించడం కోసమే మునుగోడు ఎన్నికల నుండి టీఆర్ఎస్ పార్టీతో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. మానవాళి మనుగడకే ప్రమాదాన్ని తీసుకొని వచ్చే రీతిలో కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్న పరిస్థితుల్లోఎదుర్కొనేందుకు కలిసి వచ్చే వారితో కలుపుకొని ఐక్యంగా పోరాటాలు చేస్తున్నామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12 లక్షల ఎకరాల్లో పోడు భూములకు పట్టాలు రావాల్సి ఉందని ఈ విషయంలో సీపీఐఎం పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చలు జరపడం జరిగిందన్నారు. ఫిబ్రవరిలో సాధ్యమైనంతవరకు సమస్యను పరిష్కరిస్తానని హామీ ప్రభుత్వ నుంచి వచ్చిందని అప్పటివరకు వేచి చూసి పరిష్కారం కాకుంటే మళ్లీ పోరాటం తప్పదని అన్నారు. పోడుభూముల పట్టాల విషయంలో ప్రభుత్వ అనుకరిస్తున్న వైఖరి ఆమోదయోగ్యంగా లేదని వివరించడం జరిగిందన్నారు. వారసత్వము వయస్సు సాటిలైట్ తదితర విధానాల ద్వారా పట్టాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయాలన్న ధోరణి అవలంబిస్తున్నట్లుగా స్పష్టంగా కనబడుతోందన్నారు. మూడు తరాలుగా పొజిషన్లో ఉన్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని ఉన్నప్పటికీని తాత్సారం చేస్తూ సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది లక్షల ఎకరాలు సాగులో ఉంది కాస్తులో ఉన్న రైతులకు పట్టేదారు పాసుపుస్తకాలు లేక రైతుబంధు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బడ్జెట్లో రూ.17వేల కోట్లను దళిత బంధుకు కేటాయించి ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు.

ప్రభుత్వం చేరుకున్న విధంగా రెవెన్యూ సదస్సుల ద్వారా కొన్ని మార్పులతో సమస్యను పరిష్కరిస్తామని చెప్పినప్పటికిని ఆశించినంత ఫలితాలు సదస్సుల ద్వారా రావడం లేదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మతతత్వ భారతీయ జనతా పార్టీని ఎదురుకోవడంలో ఎవరితోనైనా కలిసి పోరాడుతామని ఎవరినైనా కలుపుకొని పోరాడుతామని మరోమారు పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర కృష్ణారెడ్డి, బండారి రవికుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు అంజద్ పాషా కుమ్మరి శ్రీను రత్నం ప్రవీణ్ కుమార్ ఎండి దావూద్ దబగట్లలక్ష్మయ్య, బిరెడ్డి సాంబశివ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కోవర్టుల రాజకీయం

పార్టీ శ్రేణుల్లో కలవరం... ప్రక్షాళన జరిగేనా..?



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీలో కోవర్టుల రాజకీయాలు సగటు పార్టీ కార్యకర్తలను తీవ్రనిరాశలో ముంచెత్తాయి.బలమైన పార్టీ క్యాడర్‌వున్నా, సరైననాయకత్వం లేకపోవడం, కీలక నేతలే కోవర్టులుగా మారి బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు వెన్నుదన్నుగా నిలుస్తుం డడంతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశ, నైరాశ్యం నెలకొంది. టిపిసిసిలో జరుగుతున్న పరిణామాలు పార్టీ క్రియాశీలక నేతలు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించాయి. రాష్ట్రానికి కొత్త ఇంచార్జీ వచ్చినా, పార్టీ వ్యవహారాలను గాడిలో పెడుతారా ? పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేసి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపాల్సిన నేతలు తరుచు పరస్పరం విమర్శలు చేసుకుంటూ పార్టీ శ్రేయస్సును ఖాతర్ చేయకుండా స్వార్ధపరమైన రాజకీయాలకు దిగడం సగటు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. వ్యక్తిగత ఆధిపత్యం కోసం సీనియర్ నేతలు చేస్తున్న దిగజారుడు రాజకీయాలు పార్టీ శ్రేణుల మనోభావాలను దెబ్బతిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ పలునియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు కోవర్టు రాజకీయాలు చేయడం వల్లనే పార్టీ దెబ్బతింటుందని పార్టీ నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పార్టీ గుర్తుల గెలిచి ఎమ్మెల్యేలు, మంత్రులు, వివిధ హెూదాల్లో పనిచేసిన నేతలే పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్నారని సగటు కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

టీపీసీసీలో జరుగుతున్న పరిణామాలే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలోనూ జరుగుతున్నాయి. పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌లోని కీలక నేతలు కోవర్టు రాజకీయాలు చేయడం పట్ల పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కేవలం ములుగు నియోజకవర్గంలోనే ఎమ్మెల్యే వున్నా, అన్ని నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ వుంది. ఈ క్యాడర్‌కు అందుబాటులో వుండి పార్టీకి సరైన దిశ, నిర్దేశం ఇచ్చే నేతలు కరువయ్యారు. పలునియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకే కీలక నేతలు లోపాయికారిగా మద్దతుఇస్తుండడాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతు న్నాయి. ఈ విషయంలో రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేద్దామంటే, అక్కడే సవాలక్ష గొడవలతో సతమతమవుతున్న దుస్థితి వుంది. దీంతో సగటు కార్యకర్తలు ప్రేక్షకపాత్ర పోషించాల్సిన దుస్థితి నెలకొంది.

కోవర్టు రాజకీయాలు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కోవర్టు రాజకీయాలు జరుగుతుండడంతో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయింది. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల్లో ఈ రాజకీయాలు అధికంగా జరుగుతున్నాయి. దీంతో పార్టీ కార్యకర్తలు తీవ్ర మనస్తాపానికి గురై నిరాశ, నిస్పృహలలో మునిగిపోయారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేతో అంతర్గతంగా లావాదేవీలు సాగిస్తూ పార్టీ ఉనికికే ప్రశ్నార్ధకంగా మారారనేది బహిరంగ రహస్యమే. ఈ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలలో భాగంగా పలుమార్లు నేతలు ఈ విషయమై బహిరంగ విమ ర్శలు చేసుకున్న విషయం విదితమే. ఒక కాంగ్రెస్ కీలక నేత బిఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు అత్యంత సన్నిహితుడన్న వాదన వుంది. అనేక సందర్భాల్లో పరస్పరం సహకరించుకుంటారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయం పార్టీ అధిష్టానానికి కూడా తెలుసని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఇదిలావుంటే వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి గ్రేటర్ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి ఆ కీలక నేతలు ఒక్క రోజు కూడా ప్రచారం చేయకపోవడం గమనార్హం. బిఆర్ఎస్ ఎమ్మెల్యే నుండి పెద్దఎత్తున నగదు తీసుకున్నారన్న ఆరోపణలున్నాయి.

ఈ నియోజకవర్గంలో ఒక్క డివిజన్ లోనూ కాంగ్రెస్ అభ్యర్థి గెలవకపోవడం గమనార్హం. ఇదిలావుంటే వర్ధన్నపేట నియోజకవర్గంలోనూ ఒక కాంగ్రెస్ కీలక నేత అక్కడి బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడన్న ముద్ర వుంది. ఈ కాంగ్రెస్‌నేత ఇటు వరంగల్ పశ్చిమ, అటు వర్ధన్నపేట ప్రజాప్రతినిధులతో లోపాయికారి సంబంధాలు కలిగి వుండి పార్టీని తీవ్రంగా నష్టపరుస్తున్నాడన్న చర్చ పార్టీలో వుంది. ఇదిలావుంటే పరకాలనియోజకవర్గంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలపై అక్రమ కేసులు పెట్టిస్తున్నా ఇక్కడ పార్టీ కీలక నేత అసలు పట్టించుకున్న పాపాన పోలేదు. పైపెచ్చు అంతర్గతంగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధికి అంతర్గతంగా సహకరిస్తున్న పరిస్థితి వుంది. ఈ క్రమంలోనే పరకాల నియోజకవర్గంలో నాయకత్వాన్ని మార్చాలన్న వాదన బలంగా వినిపిస్తుంది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గంలో పార్టీ టికెట్ ఇచ్చినా అధికార పార్టీ నేత నుండి పెద్దఎత్తున నగదు తీసుకున్నాడన్న ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో వున్నాయి. ఈ నాలుగు నియోజకవర్గాల్లో పార్టీని ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరముందని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. పార్టీ క్యాడర్ బలంగా వున్నా, పార్టీ ఇన్‌ఛార్జిలు బలంగా లేకపోవడం, కోవర్టు రాజకీయాలు చేయడం వల్లే పార్టీ దెబ్బతింటుందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

కొత్త నాయకత్వం అవసరం..

ఉమ్మడి వరంగల్‌జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి నూతన నాయకత్వం అవసరమని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. పరకాల నియోజకవర్గంలో పరకాల, ఆత్మకూరు, గీసుగొండ మండలాల్లో కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులపై అధికార పార్టీ నేతలు కేసులు పెట్టి బిఆర్ఎస్‌లో కలుపుకుంటున్నా, పార్టీ ఇన్‌ఛార్జిలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం కోవర్టు రాజకీయాల్లో భాగమేననంటున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడమే కాకుండా అధికారులు సైతం బీఆర్ఎస్‌లో చేర్చాలని ఒత్తిడి తెచ్చినట్లు బాధిత కాంగ్రెస్ నేతలు 'నవతెలంగాణ'కు తెలిపారు. పార్టీ ఇన్‌ఛార్జి జోక్యం చేసుకొని మమ్మల్ని కాపాడాల్సింది పోయి అధికార పార్టీకి పరోక్షంగా సహకరిస్తూ మమ్మల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాంగ్రెస్ నేతలు తీవ్రఅసంతృప్తితో వున్నారు. ఈ విషయమై ఇప్పటికే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి ఫిర్యాదుచేసినట్లు సమాచారం. నియోజకవర్గాల్లో కొత్త నాయకత్వాన్ని నియమించి పార్టీలో జోష్ నింపాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

అధ్యాపకుల సమస్యలపై ఉద్యమాలే శరణ్యం

ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శనివారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కార్యాలయంలో తనను కలిసిన ఒప్పంద అధ్యాపకులు గత 15,20 ఏళ్లుగా విద్యాలయంలో పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకులను అందరిని శాశ్వత ప్రాతిపదికన నియమించాలని, అధ్యాపకుల వేతనాన్ని 30 శాతం పెంచాలని, కామన్ రిక్రూట్మెంట్ బోర్డును ఎత్తివేయాలని నర్సిరెడ్డి దష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఅసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒప్పంద, రోజువారి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నానని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడానికి చూపెడుతున్న జాప్యాన్ని మనమందరం కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు. ఒప్పంద అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే విధంగా వ్యవహరించాలన్నారు.

కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ గవర్నర్ ఇప్పటి వరకు ఆమోదించలేదని దానిని కోల్డ్ స్టోరేజ్ లో పెట్టినట్లేనని, 30శాతం వేతనాన్ని పెంచాలని ముఖ్యమంత్రి దృష్టికి, విద్యా మంత్రి దృష్టికి అనేకసార్లు తీసుకుపోయానన్నారు. సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కషి చేస్తానని నర్సిరెడ్డి అన్నారు. అధ్యాపకుల వయసు పెంపు విషయంలో ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయానని 65 సంవత్సరాల వయస్సు వరకు కేంద్ర విశ్వవిద్యాలయంలో ఉన్నట్లుగానే

రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో అమలు చేయాలని ప్రభుత్వం దష్టికి తీసుకుపోతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య, ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ కరుణాకర్‌రావు, డాక్టర్ శ్రీధర్ కుమార్ , డాక్టర్ ఫిరోజ్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ములుగు అదనపు ఎస్పీ, ఏఎస్పీలు



నవతెలంగాణ-ములుగు

వరంగల్ నూతన పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఏవి రంగనాథ్‌ను ములుగు అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా విధులు నిర్వహిస్తున్న గౌస్ఆలం, ములుగు ఏఎస్పి సుధీర్ఆర్‌కేకన్‌లు శనివారం హనుమకొండ కమీషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిబొకే అందించారు.అనంతరం వారు శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా పలు అంశాలను చర్చించారు. గత కొంతకాలంగా మావోయిస్టుల కదలికలు పెరుగుతున్న నేపథ్యంలో వారిని అణచివేయడంలో భాగంగా ములుగు ఏజెన్సీప్రాంతంలోని ప్రజలకుఅవగాహన కల్పించడం శాంతి భద్రతలకు విఘాతం కలిగించే మావోయిస్టులపై ఉక్కుపాదం మోపడంలో ఓఎస్డి గౌస్ ఆలంసఫలీకృతమయ్యారని కొనియాడారు. ములుగు జిల్లా ప్రజలతో మమేక మై ప్రజలలో ఒకరిగా వారి సమస్యలను పరిష్కరిస్తున్న ఏఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను కూడా అభినం దించారు.

ఇంజనీరింగ్ ఏఈ, డీఈలు కోర్టుకు తరలింపు

రాత్రంతా ఏసీబీ సోదాలు

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు ఏసీబీకి చిక్కిన విషయం సంచలనం సృష్టించింది. ఐటిడిఏ స్థాపనలో ఇది మొదటిసారి కావడం అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు.ఏసీబీ అధికారులు పది రోజులుగా అవినీతి అధికారుల కదలికలు, వారు సంజీవతో మాట్లాడుతున్న విషయాలను సేకరించినట్లు తెలిసింది. ఐటీడీఏ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేశారు. శుక్రవారం సాయంత్రం 6 నుంచి పది గంటల వరకు సోదాలు చేశారు. రాత్రి అంతా కూడా ఐటీడీఏలో ఉండడం గమనార్హం. డీఈఈ నవీన్, ఏఈఈ అబీద్‌ఖాన్‌లు రాత్రి అంతా కూడా ఏసీబీ కస్టడిలోనే ఉండడంతో వారిరికార్డులు, ఇతర పత్రాలను పరిశీలించారు. శనివారం ఉదయం వారి ఇద్దరికి వైద్య పరీక్షలు నిర్వహించి ప్రత్యేక వాహనంలో ఉదయం 8 గంటలకు కోర్టుకు తరలించారు. దీంతో ఇంజనీరింగ్ అధికారులు పట్టబడడంతో మిగతా ఐటీడీఏ అధికారుల గుండెల్లో దడ మొదలైంది. అంతేకాకుండా కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అధికారులతో విసిగివేసారని విషయాలను ఒక్కక్కటిగా బయటకు వచ్చే అవకాశాలున్నాయి. మేడారం జాతర కాంట్రాక్టులే కాకుండా ఇతర నిర్మాణ పనుల విషయంలో కూడా ఇంజనీరింగ్ అధికారులు జాప్యం చేసినట్లు సదరు కాంట్రాక్టర్లు వాపోతున్నారు. కమీషన్లు ఇస్తేగాని బిల్లులు కానీ పరిస్థితి ఐటిడిఏ ఇంజనీరింగ్ శాఖలో దాపురించినట్లు వెల్లడవుతున్నది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఫొటోగ్రాఫర్‌లు మృతి

రెండు కుటుంబాల్లో విషాదం...ఫొటో గ్రాఫర్‌ల ద్రిగ్భాంతి



నవతెలంగాణ-నర్సంపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకొన్న రోడ్డు ప్రమాదంలో నర్సంపేటకు చెందిన ఫొటో గ్రాఫర్‌లు మృతి చెందారు. పట్టణంలోని ద్వారకపేటకు చెందిన ఓదెల కళ్యాణ్ (30), నర్సంపేటకు చెందిన కొంపెల్లి శివకోటి (32) అనే ఇద్దరు ఫొటో గ్రాఫర్‌లు వరంగల్‌కు చెందిన మరో ఇద్దరు రాము, అరవింద్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం ప్రాంతానికి నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ మహెూత్సవ వేడుకల సంబంధించి చిత్రీకరణకై వాహనంలో వెళ్తున్నారు. వాహనాన్ని లారీ ఢీకొనగా వాహనంలో ఉన్న నలుగురిలో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందగా అరవింద్ తీవ్ర గాయాల పాలయ్యాడు. వీరిలో ఇద్దరు కళ్యాణ్, శివకోటి మృతదేహాలను శనివారంవారి ఇంటి వద్దకు చేర్చారు. కుటుంబ సభ్యులు బోరున విలపించడం పలువురిని కంటతడిపెట్టింది. జెడ్పీ టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, కౌన్సిలర్‌లు దార్ల రమాదేవి, గందె చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు పెండెం రామానంద్, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, బత్తిని రాజుజేందర్ తదితరులు మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ద్రిగ్భాంతి వ్యక్తం చేసింది. సంతాప సూచకంగా నల్ల బ్యాడ్జీలు ద్విచక్ర వాహనాల ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ సెంటర్‌లో కళ్యాణ్, శివకోటి చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ ప్రతినిధులు మండల కార్తీక్, బండారు సురేష్, పడాల మురళి, దొంతి సంతోష్, బేతి కన్నయ్య తాడికొండ శివ, సోమేశ్వర్, అలంపల్లి సురేష్, అరమేందర్, పుట్ట రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలలోని సూరారంకు చెందిన శిలగాని హాసిని (15) విద్యార్థిని ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం హాసిని పదో తరగతి ఐపీఎస్ స్కూల్‌లో చదువుతుందని తెలిపారు. సంక్రాంతి పండుగ సెలవులనిమిత్తం ఇంటికివచ్చిందని ఇంట్లో ఎవరు లేని సమయంలో, హాసిని ఆత్మహత్య చేసుకుని మరణించింది. ఈ సంఘటనతో సురారంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎస్సై పరమేష్ సంఘటన స్థలాన్ని చేరుకొని మాట్లాడుతూ శనివారం సాయం త్రం ఉరివేసుకొని ఇంట్లోనే ఆత్మహత్య చేసుకుందని దర్యాప్తు చేస్తున్నమని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సిందని అన్నారు.

లెనిన్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం

సీపీఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

ప్రపంచ విప్లవకారుడు మార్క్సిస్ట్ మహాపాధ్యాయుడు లెనిన్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం హనుమకొండ జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ, రాంనగర్ సిపిఎం జిల్లా కార్యాలయంలో లెనిన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు కే వెంకటయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ సోషలిస్టు రాజ్యాన్ని వెనుకబడిన దేశాలలో ఒకే ఒకదేశంలో కూడా విప్లవాన్ని జయప్రదం చేయవచ్చని రుజువుచేసిన మహనీయుడు లెనిన్ అని అన్నారు, భౌతిక పరిస్థితులను బట్టి ఎత్తుగడలురూపొందించి రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేశాడన్నారు. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ స్థాపించి, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అన్నిదేశాల్లో కమ్యూనిస్టు పార్టీలను ప్రారంభించేందుకు చేయూతనివ్వడంతో పాటు, వలస దేశాల విముక్తికి సహకరించారన్నారు.చైనా, వియత్నం, కొరియా, క్యూబావంటి దేశాల్లో కమ్యూనిస్టులు జాతీయ విముక్తి ఉద్యమాలకు న్యాయకత్వం వహించి ఆ దేశాలలో సోషలిస్టు విప్ల బానిస విధానం నిర్మూలన, భూస్వాములకు చెల్లించాల్సిన శిస్తులకు, నజరాణాలు వ్యతిరేకంగా పోరాడి ప్రపంచంలోనే మొట్టమొదటి కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించి భారతదేశం లాంటి వెనుకబడిన దేశాలకు అనేక సాయం సహకారాలు చేశారని ఆయన అన్నారు.ఈ మార్క్సిస్ట్ మహా ఉపాధ్యాయుని ఆశయ సాధన కోసం కష్టజీవుల రాజ్యం కోసం పోరాడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లాకమిటీ సభ్యులు వాంకు డోత్ వీరన్న, గొడుగు వెంకట్, మంద సంపత్, నాయకులు రాజేందర్, జగన్, చందర్, రమా, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాలో 399 మంది ఎంపిక

ఐటీడీఏ ఏపీవో వసంతరావు

నవతెలంగాణ-ములుగు

ఐటీడీఏ ఎటునాగారం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో 784 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా 399 మంది నిరుద్యోగులు వివిధ కంపెనీలో ఎంపికైనట్లు ఐటీడీఏ ఏపీవో జే వసంతరావు తెలిపారు.జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ ఏటునాగారం ప్రాజెక్టు అధికారి అంకిత్ ఆదేశానుసారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఎటునాగారం ఆధ్వర్యంలో యూత్ ట్రైనింగ్ సెంటర్ జాకారంలో శనివారం ఉదయం 9 గంటల నుండి గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేళాలో 22 వివిధ ప్రైవేట్ కంపెనీలు వివిధ ఉపాధి రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు. జాబ్ మేళలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 784 మంది గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా 399 మంది వివిధ కంపెనీలలో ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా వివిధ కంపెనీ వారు తీసుకొని వారికి రాబోవు రెండు రోజులలో అపాయింట్మెంట్ లెటర్స్ అందజేసి శిక్షణ అనంతరం ఉద్యోగం కల్పిస్తారని తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు వేతనం



నెలకు రూ.15 వేల నుండి రూ.35 వేల వరకు వారి అర్హతను బట్టి సంబంధిత కంపెనీ వారు నిర్ణయించారు.ఈ జాబ్ మేలలో హాజరైన గిరిజన యువతీ యువకులకు భోజన వసతి, మంచినీటి వసతి కల్పించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహణ బాధ్యతను ఏపిఓ వసంతరావు ఐటీడీఏ ఎటునాగారంకి అప్పగించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి డిఆర్డిఓలు, జేఎస్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల వారి సిబ్బంది సహకారం తీసుకోన్నారు. ఈకార్యక్రమంలో దేశి రామ్, ఏటిడిఓ, శ్రీనివాస్ ఏపీడి, సారయ్య డిప్యూటీ డీఈవో, లాల్ డిప్యూటీ ఎస్ఓ, ఏ సతీష్ డిపిఎం, కొండలరావు జేడి యం, ఉమ్మడి జిల్లాలోని, ఏపిఎం, జేఆర్పీలు,ఐటీడీఏ ఉద్యోగులు, లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ సుధాకర్, వెంకట రంగారావు హెచ్ డబ్ల్యుఓ, ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం అమలు తీరు అభినందనీయం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి



నవతెలంగాణ-సుబేదారి

కంటి వెలుగు కార్యక్రమం అమలు తీరు అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంత కుమారి వీడియో కాన్ఫరెన్స్ లోఅన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వి, కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ శ్వేతా మహంతి, జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్య అధికారులు స్పెషల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయ వంతంగా ప్రారంభించి నడిపిస్తున్నం దుకు అందరినీఅభినం దించారు. శిబిరంలలో నాణ్యమైన సేవలు అందించాలని, దగ్గర చూపు లోపం ఉన్నవారికి అద్దాలు అదే రోజుఅందించాలన్నారు. జిల్లాల వారీగా ఈ రెండు రోజులు నిర్వహిం చిన పరీక్షల వివరాలు, అందించిన కంటి అద్దాల వివరాలను అలాగే ఎదురైన సమస్యల గురించి అ డిగి తెలుసు కున్నారు. జిల్లాలలోని కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాలలోని పనితీరును సమస్య లను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. కోర్టు సముదాయాలు, కలెక్ట రేట్ ప్రాంగణములు, పోలీసు కమిషనరేట్, ప్రెస్ క్లబ్‌ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సమీక్షిస్తూ ప్రతిరోజు డాటా నమోదు సరిగా చేయాలని ప్రోగ్రాం అధికారులు, స్పెషల్ అధికారులు శిబిరములను సందర్శించాలని ఎప్పటికప్పుడు వైద్యాధికారులతో మాట్లాడుతూ ఏమైన సమస్యలు ఉన్నట్లైతే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరాజు, సిపిఓ సత్యనారాయణరెడ్డి, డిఆర్‌డిఏ శ్రీనివాస్‌కుమార్, డిడబ్ల్యూవో స బిత, డీడీసెల్ఫ్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంరెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జ్ఞానేశ్వర్, కమిష్నర్, డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

కొత్తూరులో దారుణం... విద్యార్థులను చితకబాదిన టీచర్







నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కొత్తూరు పాఠశాలకు జిల్లా స్థాయిలో ఉత్తమ గుర్తింపు ఉంది.. ఎంఈఓ నోముల రంగయ్య పర్యవేక్షణలో విద్యార్థు లలు క్రీడల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తు, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావడంతో పాఠశాల పేరు ఎల్లప్పుడూ దినపత్రికల్లో మారుమోగుతుంది. అలాంటి పాఠశాలలో ఉపాధ్యాయురాలు అంబటి దేవకి ప్రవర్తన తులసి వనంలో గన్నేరు మొక్క అనే చందంగా తయారైంది. విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయవలసిన ఉపాధ్యా యురాలు విచక్షణ రహితంగా విద్యార్థులను చితకబాదిన విషయం శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే కొత్తూరు శివారు ఏకే తండాకు చెందిన మునావత్ మంగమ్మ -వేణు దంపతులకు కుమారుడు బాలకష్ణ, అపావత్ సంతోష్ - సరిత కుమార్తె వైష్ణవి కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నారు. 7వ తరగతి క్లాస్ టీచర్ గా ఉన్న దేవకి శుక్రవారం క్లాస్‌కు వెళ్లి హాజరు తీసుకుంటుండగా వైష్ణవి అని పిలవగా చూసుకొని బాలకృష్ణ ఆబ్సెంట్ అనడంతో కోపోద్రిక్తురాలైన టీచర్ క్లాస్ తరగతి గది తలుపులు మూసివేసి బాలకష్ణను, వైష్ణవిని పచ్చి కర్రతో విచక్షణ రహితంగా కొట్టింది దాంతో విద్యార్థులు భయాందోళనకు గురై క్లాస్‌రూములో నుండి బయటకు పరుగులు తీశారు. ఇద్దరి విద్యార్థులకు గాయాలు కావడంతో ఎంఈఓ నోముల రంగయ్య, ఉపాధ్యాయురాలు అనురాధ, సీఆర్పి రాజు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం విద్యార్థులతో కలిసి పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు కుటుంబ సభ్యులతో పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయురాలు దేవకి తప్పును సమర్ధించుకునే ప్రయత్నం చేస్తూ ఈసారి దొరికితే మీ అంతు చూస్తా అని విద్యార్థులను బహిరంగంగా హెచ్చరించడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు విస్మయానికి గురయ్యారు. గతంలో కూడా విద్యార్థులను వాతలు తేలేటట్లు కొట్టిన ఘటనలు ఉన్నాయని విద్యార్థులు తెలుపుతున్నారు. తోటి టీచర్లను సైతం బండ బూతులు తిడుతుంటుందని వారుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయురాలు దేవకి ఇక నుండి మా పాఠశాలకు రావద్దు అంటూ గ్రామస్తులు గోడును వెళ్లబుచ్చుకున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ యంత్రాంగం సదరు టీచర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై 'నవతెలంగాణ' ఎంఈఓ రంగయ్యను చరవాణిలో వివరణ కోరగా జిల్లా ఉన్నత అధికారులకు నివేదించినట్లు చెప్పారు.



కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధించిన అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ శ్వేత , సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు.జనవరి 19,20వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్య శాఖ అధికారులు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 రోజుల్లో 3,81,426 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 97,335 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 77,142 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల ఆర్డర్ చేశామని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ లను, సంబంధిత అధికారులను సీఎస్ అభినందించారు. ప్రతి వారం సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, శని ఆదివారాలు క్యాంపులు ఉండవని సీఎస్ తెలిపారు. ప్రతి రోజూ రాత్రి 9.15 లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం అప్ డేట్ చేయాలని సీఎస్ సూచించారు.జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బందాలు విస్తతంగా కంటి వెలుగు క్యాంపులో పర్యటించాలని, జిల్లా కలెక్టర్ లు సదరు బందాల ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మేరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.రాష్ట్రంలో నిర్వహించిన 2 రోజులు క్యాంపులో 11 జిల్లాల పరిధిలో 53% పైగా కళ్ళద్దాల పంపిణీ/ఆర్డర్ అవసరమయ్యాయని, కొన్ని జిల్లాలో తక్కువగా కళ్ళద్దాల పంపిణీ జరుగుతుందని, దీని పై శ్రద్ధ వహించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఉన్న బఫర్ బందాలను ఉపయోగిస్తూ జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపుల నిర్వహించాలని అన్నారు. జిల్లాలో రాబోయే 15 రోజులో బఫర్ బందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటు కావాలని, దీనికి అవసరమైన షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదు కావాలని, ప్రతి రోజూ ట్యాబ్ ఎంట్రీ పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ బందాలు ద్వారా ప్రతి రోజూ ఫీడ్ బ్యాక్ తీసుకుని చిన్న చిన్న లోటుపాట్లను సత్వరమే



పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రీడింగ్ కళ్ళద్దాల స్టాక్ ను కలెక్టర్ లు ప్రతి రోజూ పర్యవేక్షించాలని, అవసరమైన కళ్ళద్దాల స్టాక్ వివరాలు పాయింట్ల వారిగా ముందుగా సమాచారం అందిస్తే జిల్లాలకు సకాలంలో సరఫరా చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి.పి.ఓ. ఆశాలత, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ అవిస్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ను శనివారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దమెర కిరణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఒక్క తేదీ లు కోసమే కాకుండా జిల్లా లో ఉన్న విద్యాశాఖ అధికారుల నంబర్స్ తో క్యాలెండర్ తీసుకురావటం జరిగింది అన్నారు. ప్రతి పాఠశాలకు చెరవెయ్యటం జరుగుతుందని తెలిపారు. సంక్షేమవసతి గహాలలో క్యాలెండర్ అందుబాటు లో ఉంటుందని, ఏ విద్యార్థికి ఎలాంటి సమస్య ఎదురు ఐనా వారికి సంబందించిన జిల్లా అధికారి సెల్ ఫోన్ నంబర్స్ క్యాలెండర్ పై ఉంటాయి. కావున విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి రాజు, బొడ్డు స్మరన్ , జిల్లా సహాయ కార్యదర్శి. కిషోర్,తేజస్విని , నవ్య ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

డిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ మహాదేవపూర్ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) భవనం నందు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈసారి మండల శాఖ వారు ఒక వినూత్న పద్ధతిలో మహాదేవపూర్ మండలంలోని అమాలి సంఘం సభ్యుల చేతుల మీదుగా ,శ్రమ శక్తిని సంఘటితం చేయాలనే ఉద్దేశంతోనే సమైక జీవన విధానాన్ని గుర్తించడంలో భాగంగా, ఈ నూతన ప్రక్రియను చేపట్టడం జరిగింది .మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుమారు 60 మంది చేతుల మీదుగా ఈ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ,రెండు మండలాల జోనల్ కార్యదర్శి ,అయినటువంటి బొమ్మన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ శ్రమ శక్తిని గుర్తించుటలో భాగంగా ఈసారి ఈ కార్యక్రమాన్ని అమాలి సంఘం మిత్రుల చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం రాష్ట్రంలోనే ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టే విధానాన్ని వారి చేతుల మీదుగా మా సంగం క్యాలెండర్ను ఆవిష్కరణ చేయడం చాలా సంతోషకరం శుభపరిణామంగా పేర్కొంటూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యల పట్ల ఏకం కావాలన చెప్పారు, డిటిఎఫ్ మండల అధ్యక్షులు మడక మధు మాట్లాడుతూ కామన్ స్కూల్ విధానాన్ని ఈ ప్రభుత్వాలు అనుసరించే విధంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ,కార్మికులంతా ఏకం కావాలని ఉద్యమాల ద్వారానే ఈ సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని వారు కోరడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలను కాపాడడానికి విద్యా పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో డిటిఎఫ్ ముందు వరుసలో ఉన్నదన్న విషయాన్ని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు మడకమధు డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సారంగపాణి మండల అమాలి సంఘం నాయకులు కాలినేని రాములు ధర్మయ్య సమ్మయ్య మరి యు అమాలి సంఘం సభ్యులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారు తెలిపారు.

పాత ఇస్సిపేట వాసి శేఖర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పసరగొండ శేఖర్ కు ఉస్మానియా యూనివర్సిటీలోని విద్యావిభాగం నుండి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు శేఖర్ తెలిపారు. డాక్టర్ తిరు కోవెల విజయ కుమార్ అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ ఐ ఆర్ డి పి ఆర్,ఎన్ ఈ ఆర్ సి అస్సాం, గువహతి వారి పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ నాలెడ్జి, స్కిల్స్ అండ్ పెర్సెప్షన్స్ ఆఫ్ సెకండరీ స్కూల్ టీచర్స్ ఆన్ క్లాసురూమ్ కమ్యూనికేషన్ అండ్ ఇంటిగ్రేషన్ ఆఫ్ ఐసీటీ అనే అంశం పై పరిశోధన జరిపిన గ్రంధాన్ని ఉస్మానియా యూనివర్సిటీకీ సమర్పించగా యూనివర్సిటీ వారు డాక్టరేట్ ని ప్రదానం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితులలోని సెకండరీ పాఠశాల విద్యలో క్లాసురూమ్ కమ్యూనికేషన్ అండ్ ఇంటిగ్రేషన్ అఫ్ ఐసీటీ యొక్క అంశం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ఐసీఎస్ ఆర్ న్యూ ఢిల్లీ ఫెల్లోషిప్ కీ ఎంపికైందన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యను కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హన్మకొండ, బాచిలర్ అఫ్ ఎడ్యుకేషన్ గణపతి కళాశాల పరకాలలో పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీ నుండి యమ్మేస్సి కంప్యూటర్ సైన్స్ , మాస్టర్ అఫ్ ఎడ్యుకేషన్, ఉస్మానియా నుండి ఫిలసఫీని చదివినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శేఖర్ ను సీనియర్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,సహా పరిశోధకులు,గ్రామస్తులు అభినందించారు.

కామ్రేడ్ లెనిన్ నేటి సమాజానికి ఆదర్శం

సీపీఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

కామ్రేడ్ లెనిన్ నేటి సమాజానికి ఆదర్శమని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు.శనివారం లెనిన్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ మరో ప్రపంచపు విజయ గీతిక అని, మానవులందరికీ కన్నా మానవత్వం ఉన్న మహా మనిషి అని కొనియాడారు .విప్లవ సాధకుడు కామ్రేడ్ లెనిన్ లెనిన్ 1924 జనవరి 21న మతి చెందడం జరిగిందాని, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రతి ఓటమి నుంచి గుణపాఠం తీయటం, ప్రతి ఆచరణలో లోపాలను శాస్త్రీయంగా విశ్లేషించటం, తిరిగి సరియైన సైంటిక అవగాహనతో కార్యాచరణలోకి దూకటం లెనిన్ ప్రత్యేకత అని తెలిపారు. అందుకోసమే రష్యాలో జారి చక్రవర్తి పాలన కూల్చి కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ప్రపంచంలో జరుగుతున్న ప్రతి ప్రజా పోరాటంలో లెనిన్ ఏప్పుడు కనిపిస్తు, దీవిస్తున్నాడాని తెలిపారు. భారతదేశంలో ని మార్క్సిజం లేని నిజాన్ని దేశ పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి విప్లవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. శ్రామిక వర్గాన్ని ఐక్యం చేసి కష్టజీవుల రాజ్యం కోసం పోరాడాలన్నారు. పెట్టుబడుదారులు తమ ఆర్థిక స్వాలంబన కోసం పాటుపడుతున్నారు తప్ప కార్మిక వర్గ కష్టాలను పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ రాజ్యసభ స్థాపం కోసం కర్షకులను,కూలీలను, విద్యార్థులను, యువకులను, మహిళలను, సకల జనులను ఐక్యం చేసి



సమరశీలమైన సామాజిక వర్గ పోరాటాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు .మనువాద సిద్ధాంతంతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే బిజెపి విధానాల్ని తిప్పి కొట్టాలని కోరారు. వర్ణ వ్యవస్థ యధావిధిగా కొనసాగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగము రద్దు చేయాలని ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలు చేస్తున్నాయని దీన్ని ప్రజలంతా తిప్పి కొట్టాలన్నారు. .దళితుల , గిరిజనుల ,మహిళల మీద జరిగే సామాజిక దాడులు ఆర్ఎస్ఎస్ పుణ్యమే అని అన్నారు. యువత మేలుకో ని ఆర్ఎస్ఎస్ ,బిజెపిని ఎదిరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దామరకిరణ్, కంపేటి రాజయ్య, పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య , ఎండి చిన్న రాజాకు, ఎండి రఫీ, శ్రీరాములు, రాజవ్వ, లచ్చమ్మ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల ఐక్యవేదిక సదస్సును జయప్రదం చేయండి

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గట్టయ్య

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారం కొరకు సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామరగట్టయ్య పిలుపునిచ్చారు. శనివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాతాల రాజ్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం రోజున భూపాలపల్లి సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు, టిఎస్ యు ఎస్, ఏఐఎఫ్టీయూ, ఎస్ జికేఎస్, టిఎన్‌టియుసి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సుకు భూపాలపల్లి ప్రాంత కార్మికులు, కర్షకులు, విద్యావంతులు, మేధావులు, అసంఘటిత కార్మిక వర్గం హాజరై విజయవంతం చేయాలని కోరారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 2014లో సింగరేణిలో 32 పైచిలుకు అండర్ గ్రౌండ్ గనులు, 9 ఓపెన్ కాస్ట్ గనులు ఉండేవని, ఈ తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో 20 భూగర్భ గనులను మూసివేసి 18 ఓపెన్ కాస్ట్ గనులను తీయడం జరిగిందని, అప్పుడు 69,000 ల మంది పర్మినెంట్ కార్మికులు పనిచేస్తే, నేడు కార్మికుల సంఖ్య 42,000 లకు కుదింపబడ్డారని అంటే దాదాపుగా 24,000 ల మంది కార్మికులు సింగరేణి నుండి నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో 30,000 ల పైచిలుకు కాంట్రాక్టు కార్మికులు ఔట్సోర్సింగ్, క్యాజువల్ లేబర్ తదితర పేర్ల మీద



విధులు నిర్వహిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే సింగరేణిలో కాంట్రాక్టీకరణ ఉండదని, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ హామీని తుంగలో తొక్కి అసెంబ్లీ సాక్షిగా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరని పచ్చి అబద్ధాలు పలికారని మండిపడ్డారు. రేపటి సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, ఏఐఎఫ్టీయూ గౌరవ అధ్యక్షురాలు విమలక్క, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రియాజ్ అహ్మద్, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు టి. శ్రీనివాస్, ఎస్ జి కే ఎస్ రాష్ట్ర నాయకులు మహేందర్, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు మణిరాం సింగ్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలోతెలంగాణ జన సమితిజిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, టి ఎస్ యు ఎస్ నాయకులు దాసరి జనార్ధన్, రాళ్ల బండి బాబు, నామాల శ్రీనివాస్, ఎరువక రవి , ఈరెంటి శ్రీధర్, ఓదెలు, పోతుల నరసయ్య, సిహెచ్. పడిశ్వర్, మాతంగి సంపత్, పులిపాక శేఖర్, లక్ష్మీనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

ఎస్సై కష్ణ ప్రసాద్

నవతెలంగాణ-చిట్యాల

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఎస్సై కష్ణ ప్రసాద్ అన్నారు శనివారం మండలంలోని అందుకు తండా గ్రామంలో నేను సైతం సీసీ కెమెరాల ఏర్పాటు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని సర్పంచి సిద్ధంకి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాల ఆవశ్యకతను అవసరాలను గూర్చి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల పోలీసులతో సరి సమానమని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన సీసీ కెమెరాలు ద్వారా పసిగట్టవచ్చని సీసీ కెమెరా ఉపయోగాలు గురించి గ్రామ ప్రజలకి చెప్పారు. ప్రజలంతా ఏకమై సి సి కెమెరాలు ఏర్పాటు కోసం కషి



చేయాలని కోరారు కార్యక్రమంలో గ్రామ ప్రజలుపాల్గొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని గ్రామ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి..
ఎమ్మెల్యే శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి
జిఎంఆర్ఎం ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్...
బ్యాటింగ్ చేసిన ఎమ్మెల్యే గండ్ర.....
బౌలింగ్ చేసిన జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి

యువత అన్ని రంగాలలో అభివద్ధి చెందాలని క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక,దఢత్వం అట్లాగే నాయకత్వ లక్షణాలు పెంపొందితాయని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. శనివారంభూపాలపల్లి మున్సిపాలిటీ స్టేడియంలో జి ఎం ఆర్ ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కప్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్నివరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ శ్రీ గండ్ర గౌతమ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే జండా వెంకట రమణారెడ్డి హాజరై క్రికెట్ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కప్ ట్రోఫీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులను మరింత ఉత్సహ పరిచేలా ఈ టోర్నమెంట్ కొనసాగుతుందన్నారు.మొత్తం జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 100 టీం లు రావడం జరిగిందని తెలిపారు.జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే దవాఖానలో ఉచితంగా మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, నిరుద్యోగులు యువతకు టెట్, గ్రూప్స్, ఎస్సై కానిస్టేబుల్ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ అందించడం జరిగిందన్నారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ అందిస్తూ,డ్రైవింగ్ వచ్చిన వారికి లైసెన్సులను కూడా అందించడం జరిగిందని,మహిళమణులకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మెగా ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నిరాశ్రయులకు జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నాం. ఒకపక్క ప్రభుత్వ పథకాలతో పాటు మా నాన్నగారి ఆశయాల నెరవేర్చడం కోసం జిఎంఆర్ ట్రస్ట్ ను స్థాపించి పార్టీలకతీతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే కప్ ద్వారా గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.100000/-, రెండవ బహుమతి రూ.50000/-,మూడవ బహుమతి రూ.30000/-,నాల్గవ బహుమతి రూ.20000/- లను అందించడం జరుగుతుందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, టీం లకు కూడా ప్రోత్సహక బహుమతి అందించడం జరుగుతుంది. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా కబడ్డీ పోటీలను, మొదట మండల స్థాయి కొలట పోటీలను జిల్లా స్థాయి కోలాటా పోటీలను కూడా నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉత్సహవంతులు భూపాలపల్లి రన్ కార్యక్రమంలో పాల్గొని మీ యొక్క క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. సుదూర ప్రాంతాల నుంచి క్రీడాకారులకు భోజన సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు.. స్వయంగా క్రీడాకారులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. అనంతరం ఉత్సాహంగా క్రీడాకారులను ఉత్తేజ పరచడం కోసం గండ్ర వెంకటరమణ రెడ్డి బ్యాటింగ్ చేస్తే బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్రజ్యోతి బౌలింగ్ చేసి క్రీడాకారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రాణి సిద్ధు,వైస్ చైర్మన్ కొత్త హరిబాబు,జిల్లా గ్రంధాల చైర్మన్ బుర్ర రమేష్, జెడీపీ వైస్ చైర్మన్ కల్లెపు శోభ రఘుపతి రావు,ఎంపిపి మండల లావణ్య సాగర్ రెడ్డి,పీఏసీ ఎస్ చర్మన్ మేకల సంపత్ ,కౌన్సిలర్లు గండ్ర హరీష్ రెడ్డి,జక్కం రవికుమార్,పిల్లల మర్రి శారద నారాయణ,ముంజల రవి,ముంజపల్లి మురళి,మేకల రంజిత్ మల్లేశం,సజ్జన పు స్వామి,నూనె రాజు,బద్దీ సమ్మయ్య,దరా పులమ్మ,మమత రాయమల్లు,మౌనిక,హారిక,బి అర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, బి ఆర్,ఎస్ నాయకులు రమేష్,పిన్ రెడ్డి రాజీ రెడ్డి పాల్గొన్నారు.




గణతంత్ర దినోత్సవ వేడుకలకై సమీక్ష

నవతెలంగాణ- కోల్ బెల్ట్:

జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వాణ, ఏర్పాట్ల పై ఏరియాలోని వివిధ విభాగాల అధికారులతో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటేలా ఘనంగా నిర్వహించాలని, జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాల విద్యార్థులచే సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించాలని, ఏరియాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, వారి కుటుంబీకులకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం వెంకటయ్య ఏటీఎం లు ఎన్. రామలింగం,ఎస్.జోతి, కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ ఎన్ వి రావు, డివైసిఎంఓ డాక్టర్ పద్మజ, ఏరియా అధికార ప్రతినిధి తుకారాం, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్, సీనియర్ పిఒ శ్యాంప్రసాద్, వివిధ గనుల మేనేజరు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



జనగామ, మహబూబాబాద్, ములుగు
3
ఆదివారం 22 జనవరి 2023

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-నరసింహారావుపేట

మండలంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అర్హత గల విద్యార్థులు ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రవేశాలకు ఫిబ్రవరి 15వ తారీఖు వరకు చివరి తేదీ అని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓసి విద్యార్థులకు రూపాయలు 200, బీసీ,ఎస్సీ,ఎస్టీలకు 125 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు.



అవినీతిపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-జఫర్‌గఢ్

జఫర్‌గడ్ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ అభివృద్ధి నిధులను, దుర్వినియోగం చేసిన వారిపై విచారణ వెంటనే చేపట్టాలని పిఏసిఎస్ వైస్ చైర్మన్ మొగిలి పాక నరసింగం, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, స్రవంతి మొగిలి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పిఏసిఎస్ వైస్ చైర్మన్ మొగిలి పాక నరసింగం అధ్యక్షతన సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 2019 నుండి 2022 గ్రామ అభివృద్ధి నిధుల నుండి, సర్పంచ్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు కలిసి సుమారు 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన డబ్బులు కాజేసినట్టు అఖిలపక్షం దృష్టికి వచ్చిందన్నారు. ఇట్టి అవినీతిపై జిల్లా అధికారులు సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ గ్రామ అభివృద్ధి నిధుల నుండి వ్యక్తిగతంగా వాడుకొని చెల్లించడం లేదని తెలియజేశారు. హరితహారం మొక్కలు కొనుగోలు చేసినట్లు చూపి నిధులు కాజేసినట్టు తెలియజేశారు. వెంటనే విచారణ చేపట్టని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో విడతలవారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కుక్కల ఎల్లయ్య, కాట సుధాకర్, కుక్కల సారంగం, మాత్రాసి రమేష్ బాబు, ఎండి ఆయేషా, టి.కొమురమ్మ రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ కన్నా సోమశేఖర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, కుల్ల రాజు, సిపిఎం కార్యదర్శి రాపర్తి సోమయ్య, ఎస్.కె ఇక్బాల్, శ్రీనివాస్, సిపిఐ నాయకులు సత్యం, మాజీ ఎంపీటీసీ తాటికాయల ఎల్లయ్య, తాడం కుమార్ పాల్గొన్నారు.

అర్హులకి విడతల వారీగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్

నవతెలంగాణ-జఫర్‌గఢ్



అర్హులైన పేద కుటుంబాలకు విడుతల వారీగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. మండ ంలోని తమ్మడపల్లి ఐ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక సర్పంచ్ గాదె పాక అనిత సుధాకర్ బాబు అధ్యక్షతన గ్రామ సభలో లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలు, ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లిస్తాయని తెలియజేశారు. లబ్దిదారులు ఎవరు నిరుత్సాహపడకుండా, సొంత స్థలం ఉన్న కుటుంబాలకు మూడు లక్షల రూపాయల స్కీం వచ్చినప్పుడు ప్రతి ఒకరికి అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతి అర్హులైన వారికి అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వప్న, ఆర్ఐ అనిల్, గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్‌గా సత్తయ్య

నవతెలంగాణ-దేవరుప్పుల




పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దేవస్థానం నూతన కమిటీ ధర్మకర్తగా ప్రమాణ స్వీకారాం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీగల సత్తయ్యను మండల పార్టీ నాయకులు శనివారం శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి అప్పజెప్పిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష్య, కార్యదర్శి తీగల దయాకర్, చింత రవి నాయకులు బస్వ మల్లేశం,పల్లా సుందర్ రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య,తాటిపెల్లి మహేష్,కోతి ప్రవీణ్ పాల్గొన్నారు.

పేదలకు వరప్రదాయని సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్




పేదలకు వరప్రదాయంగా సీఎం నిధులు ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసముద్రం మండలం గూడూరు మండలాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు ఆరు లక్షల డెబ్బై ఐదు వేల ఐదు వందల రూపాయల (6,75,500) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ అందజేశారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని, ప్రజలను ఎల్లవేళలా కాపడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె రవి, గోగుల రాజు, వెంకట్ కృష్ణ రెడ్డి, నూకల సురేందర్, రవీందర్ రెడ్డి, నరేష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాస్‌లు ఇప్పించండి

ఎంపీ కవితకు వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజలకు సేవలు అందిస్తూ సమాచారం అందిస్తున్న పాత్రికేయులకు వార్త సేకరణ కోసం రైళ్లలో ప్రయాణించడానికి రాయితీ పాసులు ఇప్పించాలని ఎస్టి, బీసీ, మైనార్టీ జర్నలిస్టుల ఐక్యవేదిక ప్రతినిధులు సీనియర్ జర్నలిస్టులు గొర్రె చిట్టిబాబు, టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్, జర్నలిస్టులు గంట కృష్ణ, ఎం.రాజ్‌కుమార్, శ్రీనివాస్ కోరారు. శనివారం మానుకోటలో ఎంపీ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కరోనా కంటే ముందు కరోనా ఆంక్షలలో భాగంగా జర్నలిస్టులో రాయతీపాస్‌లను ఎత్తివేసింది అని అన్నారు. రైల్వే శాఖ తక్షణమే స్పందించి జర్నలిస్టులో రాయితీ పాసులను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందింప చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీసి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేలా టీం లీడర్‌గా ఎదిగేలా ఉపాధ్యాయుల కృషి చేయాలని మహబూబాబాద్ మండలం శని పురం గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య సూచించారు. శనివారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల యొక్క సృజనాత్మక శక్తిని వెలికి తేయడానికి, వారి ప్రతిభా పాట వాలను గుర్తించడానికి ఈ కార్యక్రమం ఒక చక్కటి అవకాశం అని అన్నారు. పదవ తరగతి, 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు, ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు, ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, వివిధ సబ్జెక్టులను బోధించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిగా, మాలోతు శ్రావణి పదవ తరగతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బానోత్ మనిషా పదవ తరగతి, 20 మంది ఉపాధ్యాయ ఉపాధ్యాయులుగా, ఒక్కరోజు విధులు నిర్వహించారు. ప్రతిభాపాటవాలు కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎండి రంజాన్ అలీ, జలగం వీరస్వామి, వై కవిత, సిహెచ్ ప్రభాకర్, సిహెచ్ వెంకటరమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు టి.మురళీధర స్వామి,మంజు భార్గవి, సువర్ణ, సర్వర్, ఛాత్రోపాధ్యాయులు జ్యోతి, అంజు మ్, సంధ్య, వంశీ, వందమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



లింగమంతుల జాతరకు తరలిన పూజారులు

బై కాని పూజారులకు గుర్తింపు తెస్తాం - ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి ఉషా దయాకర్ రావు







నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గొల్ల కురుమల ఆరాధ్య దైవం లింగమంతుల జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దేవర పెట్టెను పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన తెరచీరల బై కానీ పూజారులు తండు వంశస్థులు దేవరపెట్టెను తీసుకెళ్లడం గర్వకారణమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు అన్నారు. శనివారం గ్రామంలోని పూజారులు దేవరపెట్టేను తీసుకువెళ్లే పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పెద్దగట్టు జాతర ఇక్కడి పూజారులతో మొదలు కావడం తరతరాలుగా నడుస్తున్న తండు వంశస్తులకు గుర్తింపు తీసుకొస్తామని, ఇంతటి పురాతన చరిత్ర కలిగిన చీకటపాలెం గ్రామ పండు వంశస్తులకు రాబోయే రోజులలో మంత్రిగారి అండదండతో తగిన గుర్తింపు తెచ్చి ఆ కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని యాత్రను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బూర్గుల సరోజన, ఎంపీటీసీ వేల్పుగొండ అలివేలు సోమన్న, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు చిదురాల చంద్రయ్య, నాయిని గౌతమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషన్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, జిల్లా రైతు కోఆర్డినేటర్ రామసాయం కిషోర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు హనుమాన్ల దేవేందర్ రెడ్డి, వైసీపీ శ్యాం సుందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, తండా కిష్టయ్య, చిదురాల కృష్ణమూర్తి, మంగళపల్లి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి : పంజా కల్పన

తొర్రూరు : తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పంజా కల్పన అన్నారు. శనివారం కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలబాలికలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు కావడం వల్ల ఉదయం 8.30 గంటలకు నిర్వహించే స్టడీ అవర్స్‌కి రావడం వల్ల ఇంటి దగ్గర నుండి లంచ్ బాక్స్ తెచ్చుకోక అర్ధాకలితో చదువును అర్జించలేరని గ్రహించిన ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించి అన్నదాతగా ఎర్రబెల్లి దంపతులు నిలిచారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించి ఈ ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ నియోజకవర్గ విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతగానో రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గజ్జల రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, కుమారస్వామి, సువర్ణ, నరసయ్య, రామ్ బ్రహ్మచారి, అన్నపూర్ణ, ఉప్పలయ్య ,మల్లయ్య, అనిత, రాజేష్, అలీ పాల్గొన్నారు.

అభివృద్ధి చెందాలి : ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. శనివారం స్థానిక శ్రీ వాణి ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ వారు తొర్రూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఉచిత మగ్గం శిక్షణ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్థానికంగా శ్రీవాణి ఎడ్యుకేషన్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ నాగవాణి కృషి ప్రశంసనీయమైనదని కొనియాడారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, వారి కాళ్ళ మీద వారు స్వతగా నిలబడాలని, ఆర్థిక వ్యవస్థలో మహిళల యొక్క పాత్ర ప్రధానమైనదని, ఆర్థికంగా మహిళలు ముందుండాలన్నారు. మగ్గం వర్క్ మహిళలకు ఎంతో ఉపయోగకరమైనది, దీనికి చాలా డిమాండ్ ఉందని ఆమె తెలిపారు. ఇప్పటి వరకు 70 మంది మహిళలు ఈ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందుతున్నారని వారు ఇప్పటివరకు చేసిన మగ్గం వర్క్‌లను చూసి చాలా సంతోషించారు. వారిని ప్రోత్సహించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలందరూ కలిసి ఉషా దయాకర్ రావుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ కమిషన్ డైరెక్టర్ వెంకట్ నారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, బిందు శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : రవి

నవతెలంగాణ-తొర్రూరు

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి రవి అన్నారు. శనివారం తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ప్రచార కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల మంది పనిచేస్తున్న నిర్మాణ రంగంలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి గుర్తులుగా మారుతున్న వివిధ నిర్మాణాలు ముఖ్యంగా ఇండ్లు, రోడ్లు, బిడ్జిలు, ప్రాజెక్టులు లాంటివి కడుతున్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిమంది కనీసం నిర్మాణ కార్మికుడనే గుర్తింపు కార్డు కూడా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి గాయపడితే, చనిపోతే ఆ కుటుంబానికి ఎలాంటి ఆర్థిక ప్రయోజనం దక్కటం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, కార్మిక శాఖ అశ్రద్ధ నిర్మాణరంగ కార్మికులకు శాపంలా మారిందని దీనిపై దశల వారి ఆందోళన చేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు కళ్ళు తెరిపిస్తామని అన్నారు.ప్రమాదంలో చనిపోయిన కార్మికుడికి సహాయం 6 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, సహజమరణానికి లక్ష నుండి



5 లక్షలు ఇవ్వాలని, పెళ్లి,డెలివరీకి 30 వేల నుండి లక్ష రూపాయల వరకు పెంచాలని, 60 సంవత్సరాలు నుండిన ప్రతి కార్మికుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మోటార్ సైకిల్ ఇస్తానన్న కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలని, పెండింగ్ క్లైములు వెంటనే పరిష్కరించాలని రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సిగ్గం వెంకన్న, యాకయ్య, బానోతు బాలు, మురళి, శంషుద్దీన్, యాకయ్య హరి తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రజాస్వామ్యం విప్లవం వెలుగు జాడలో ముందుకు సాగాలి

నవతెలంగాణ-కొత్తగూడ

మార్క్సిస్టు, మావోఉపాధ్యాయులలో ఒకరిగా వెలుగొందిన లెనిన్ కలలుగన్న నూతన ప్రజాస్వామ్య విప్లవం వెలుగు జాడలో ప్రజలందరూ ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బుర్క వెంకటయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ విప్లవ కమ్యూనిస్టు యోధుడు లెనిన్ 99వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిర్దిష్ట పరిస్థితుల్లో మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని కార్మిక వర్గానికి బోధించాడని అందుకే మార్క్స్ ఎంగెల్స్ తర్వాత మార్క్సిస్టు మహోపాధ్యాయునిగా చరిత్రలో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నాడని కొనియాడారు. మార్క్సిజం అనే శాస్త్ర సిద్ధాంతాన్ని మరో మెట్టు పైకి తీసుకుపోయి



దాన్ని ఒక కళగా మార్చాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, ఏఐకెఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, వెంకన్న, అరుణ, ఎర్రక్క, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆటో, మోటార్ రంగానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని భారత కార్మిక సంఘాల సమఖ్య ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ లింగన్న డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు అనుబంధం మహబూబాబాద్ జిల్లా ప్రథమ మహాసభ పట్టణంలోని బట్టు అంజయ్య భవనంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు బానోతు లచ్చిరాం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యవక్తగా హెచ్ లింగన్న మాట్లాడుతూ మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఫైనాన్స్‌లు కట్టలేక కుటుంబ పోషణ భారంతో ఆత్మహత్య చేసుకుంటున్నారు అన్నారు. మోటార్ రంగంలోని కార్మికులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని, ఇప్పటికైనా మోటార్ రంగానికి ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. ప్రైవేట్ ఫైనాన్స్‌ల దోపిడి నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొలిపాక ఐలయ్య ఉపాధ్యక్షులుగా బొమ్మ కంటి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా సహాయ కార్యదర్శిగా అల్లి ఏకాంబరం, కోశాధికారిగా బుడిగె నాగరాజ్‌తో పాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు కిషన్ శంకర్ అనిల్ రవి బిక్షపతి మహేష్ తదితరులతోపాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేస్తూ మార్చి ఒకటి రెండు మూడు తేదీల్లో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు కోరారు. తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం రోజున మార్చి 1, 2, 3 తేదీలో జరిగే సమ్మె వినతిపత్రంను మానుకోట పీడీ కార్యాలయంలోని జిల్లా నోడల్ అధికారి నర్మద గారికి అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి గూగులోత్ సరోజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరిలోఎక్కువ మంది మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని, గత 40 సంవత్సరాలుగా పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వీరికి కనీస వేతనం,పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు ప్రభుత్వం నేటికీ కల్పించలేదని పేర్కొన్నారు. దీనివల్ల అంగన్వాడి విద్యార్థులు చాలా నష్టపోతున్నారని, మన పక్కన ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడ రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చారని, పశ్చిమ బెంగాల్, కేరళ తదితర రాష్ట్రలో రిటర్మెంట్ బెనిఫిట్స్,పెన్షన్,పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి



సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్ పేరు టీచర్స్‌గా మార్చారు... కానీ టీచర్‌తో సమానంగా వేతనాలు ఇతర సౌకర్యాలు మాత్రం ఇవ్వడం లేదని. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గతంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ టిఏ, డిఏ బిల్లులు, ఇంటి అద్దె లు, గ్యాస్ బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీల అమలు చేయాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్.మల్లికాంబ, బి.ఇందిరా, వసంత, సంధ్య, హిమబిందు, శ్రీలక్ష్మి, కనక లక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణయే ప్రభుత్వ లక్ష్యం


నవతెలంగాణ-చిన్నగూడూరు



అంధత్వ నివారణయే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్యాధికారి ప్రవీణ్, ప్రోగ్రాం ఆఫీసర్ కరుణాకర్ నేతృత్వంలో కంటి సమస్యలు ఉన్న వారికి చికిత్స అందించారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్‌కు కంటి పరిక్ష చేసి రీడింగ్ పాయింట్ కళ్ళజోడును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వెంట ఆధార్ కార్డును తెచ్చుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో మరో ఆరు రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందని అన్నారు. 120 మందికి పరక్షలు చేసి కళ్లజోడును అందించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సులు నర్సు భాయ్, వనితా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్స్ పరీక్షల మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



చదువుకు పేదరికం అడ్డు కాదని అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని గుజ్జునూరి రవళి ఎస్.ఐ ప్రిలిమరీ టెస్ట్, ఈవెంట్స్ క్వాలిఫై మెయిన్స్‌తో పాటు గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్న సమయంలో రవళి తండ్రి వెంకన్న మరణించడం, తల్లి వెంకటమ్మ రోజు వారి కూలీతో కుటుంబాన్ని గడపటమే కష్టమైన పరిస్థితుల్లో పరీక్షలకు సిద్ధం కావటానికి కావాల్సిన పుస్తకాలను కొనుక్కునే పరిస్థితి లేదని, రవళి ప్రతిభను గుర్తించిన గ్రామ వార్డు మెంబెర్‌లు గుజ్జునూరి(గడ్డం) వెంకన్న, మల్లెపాక రమేష్‌లు ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఎస్ఐ, కానిస్టేబుల్, అన్ని గ్రూప్స్‌కు సంబంధించిన మెటీరియల్‌ను శ్రీనివాస్ రెడ్డి ఉచితంగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కలిగిన ప్రతీ ఒక్క విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించటానికి అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ అందుబాటులో ఉంటుందని, ఇట్టి పుస్తకాలను సద్వినియోగ పర్చుకొని ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కర్ర నర్సిహ్మా రెడ్డి, పింగిలి శ్రీనివాస్, గుజ్జునూరి వెంకన్న, మల్లెపాక రమేష్, కురెళ్లి నాగరాజు, తమ్మడపెల్లి వెంకన్న బూర మోహన్, గుజ్జునూరి వెంకటమ్మ,గుజ్జునూరి మౌనిక పాల్గొన్నారు.

క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని కేసముద్రం విలేజ్ శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ అన్నారు. ఆ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం చదువే కాకుండా క్రీడలు, సాంస్కృతిక అంశాల్లోనూ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. క్రీడలు విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి పాఠశాలలో శిక్షణ కొనసాగుతోందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి చెందినవారు నిరుత్సాహపడకుండా విజయం కోసం మళ్లీ ప్రయత్నం చేయాలని సూచించారు. గెలిచిన వారు గర్వంతో ఉండకుండా తమ స్థానాన్ని కాపాడుకుంటూ మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రేగులగూడెంలో జాతీయ మానవహక్కుల కమిషన్ పర్యటన

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని కొత్తూరు మొట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రేగులగూడెం గొత్తి కోయ గూడాన్ని జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యులు మదన్ గోపాల్, ఐటీడీఏ పీఓ అంకిత్, ఎఫ్డీఓ ప్రశాంత్ పాటిల్‌లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గూడెంలో పర్యటించి గొత్తికోయల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో సమావేశమైన మదన్ గోపాల్, అధికారులు చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వలస వచ్చి జీవనం కొన సాగిస్తున్న వారి జీవనవిధానం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేగులగూడేం గొత్తికోయలు గూడెంలో తాగునీటి సౌకర్యం, కరెంటు, రోడ్డు, పాఠశాల, వైద్యశాల వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. పోడు భూములకు హక్కు పత్రాలు, సాగు భూములకు వ్యవసాయ రుణాలు, వ్యవసాయ భూముల్లో బోర్లు వేయించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పెసా జిల్లా కో-ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, జీసీసీ డైరెక్టర్ పుల్సం పురుషోత్తం, ఎఫ్ఎస్ఓ రవీందర్, బీట్ ఆఫీసర్ షాలిని, దయానంద్ లు పాల్గొన్నారు.

సరోజన కుటుంబానికి అండగా కాంగ్రెస్ : సీతారాం నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బండి సరోజన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బండి సరోజన కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, పెండెం శ్రీకాంత్, సర్పంచ్ లావుడియ లక్ష్మీ-జోగ నాయక్, రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, జంపాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

డీఈఓ జి పాణినీ

నవతెలంగాణ-ములుగు

విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాలల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ములుగులో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని, వారి పాత్ర కీలకమని తెలిపారు. తల్లిదండ్రులు విధిగా విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, ప్రతినెల వారి హాజరు శాతం మెరుగ్గా ఉండేలా చూడాలని, ఇంటివద్ద విద్యార్థులు చదువుకునే పరిస్థితి కల్పిస్తూ వారిని ప్రోత్సహించాలని సూచించారు. ప్రతినెల నిర్వహించబడుతున్నటువంటి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశానికి అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై మీ విద్యార్థుల ప్రగతిని తెలుసుకుంటూ, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ, డీఈవో కార్యాలయ కో-ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



23 నుంచి మిర్చి కొనుగోలుప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో ఈనెల 23వ తేదీ నుంచి మిర్చి కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి రాజేంద్ర తెలిపారు. రైతులు ప్రతిరోజు 8 గంటల లోపే తమ మిర్చి బస్తాలను మార్కెట్కు తీసుకుని రావాలని, మిర్చిని తేమ లేకుండా ఆరబెట్టి తీసుకొచ్చినట్లయితే అధిక ధర పలుకుతుందని తెలిపారు. మార్కెట్లో స్థలం సరిపోను లేనందున ప్రతిరోజు 3వేల నుంచి 4వేల బస్తాలు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు సకాలంలో మిర్చి తీసుకొని రావాలని తెలిపారు.



ఎస్బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎస్బిఐ నెల్లికుదురు బ్రాంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బ్రాంచ్ మేనేజర్ పర్వతం రాజేష్ కుమార్ తెలిపారు. మండలంలోని మదన తూర్తి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కొమ్ము అనిల్తో కలిసి ప్రభుత్వ పాఠశాలలోస్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అవరణాన్ని శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎవరిళ్ల ముందు వారు శుభ్రం చేసుకున్నట్లయితే ఆ వీధి ఆ ఊరు పరిశుభ్రతతో ఉండి ఆ గ్రామ ప్రజలు ఆరోగ్యాలతో స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతారని అన్నారు. ఇలా ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతగా భావించాలని కోరారు. అంతేకాకుండా ఆ గ్రామంలో మొక్కలు నాటారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలన్నారు. గురువులు బోధించిన పాఠాలను శ్రద్ధగా వినాలని, కన్న తల్లిదండ్రులకు పాఠాలు బోధించిన గురువులకు ఉన్న ఊరికి పేరు ప్రఖ్యాతలు సంపాదించే విధంగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యార్థి జీవించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు అరటి పండ్లు, బిస్కెట్లు, చాక్లెట్లను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రవి శేఖర్ అసిస్టెంట్ సీతాలక్ష్మి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తున్న కేసీఆర్

కేంద్ర సహాయ మంత్రి బీఎల్ వర్మ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ అనేక హామీలిచ్చి నేరవేర్చకపోగా, మభ్యపె డుతూ ప్రజల్ని మోసం చేస్తున్నారని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ, సహకార సహాయ మంత్రి బీఎల్ వర్మ ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని పాంనూర్ గ్రామంలో పార్లమెంట్ కో కన్వీనర్, బీజేపీ నాయకులు ఇనుగాల యుం గెందర్ నివాసంలో లోక్ సభ ప్రవాస్ యోజన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల యోజన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా సమస్యల్ని పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వ ధనాన్ని ఉపయోగించుకుని అధికారంలోకి రావాలనీ చూస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఇప్పటికే పేదలకు 3 కోట్ల 60 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత మోడీది అన్నారు. ప్రపంచ దేశాలు మోడీని మెచ్చుకుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం కేంద్రం ఇస్తున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద డబుల్ బెడ్ రూం లు నిర్మించాల్సింది పోయి, అడ్డుకుని రాష్ట్ర పేదల సంక్షేమాన్ని అడ్డుకుంటున్నాడని అన్నారు. డబుల్ బెడ్ రూంలు నిర్మిస్తామని హామీ ఇచ్చిన, కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ, రాజకీయ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్ని కల్లో తమకు మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, కార్యదర్శి పార్లమెంట్ ప్రభారి ఉమా రాణి, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి, తాళ్లపల్లి కుమారస్వామి, వట్టిపల్లి శ్రీను, అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, అంజిరెడ్డి, విజయ రావు, పుంద్రు నవీన్ రెడ్డి, వినోద్ కుమార్, గణేష్ రెడ్డి, రడపాక ప్రదీప్, రవితేజ, సూర్య, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ములుగులో కేంద్ర మంత్రి బిఎల్ వర్మ పర్యటన

ములుగు : కేంద్ర మంత్రి బిల్ వర్మ ములుగు నియోజకవర్గంలో ఆదివారం పర్యటిస్తారని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి శనివారం తెలిపారు. వారి పర్యటనలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 2-00 గంటలకు గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో పిఎస్ఆర్ గార్డెన్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సమావేశంలో పాల్గొంటారని, ఆ తరువాత తాడ్వాయి మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారని ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి పర్యటనలో బీజేపీ కార్యకర్తలు సంక్షేమ పథకాల లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రభుత్వ పాఠశాలకు స్టేజీ షెల్టర్ ఏర్పాటు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండలంలోని నమిలిగొండ గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు స్థానిక ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్ వారి తండ్రి పురుమాని కొమురయ్య జ్ఞాపకార్థంగా సుమారు రూపాయలు 50వేల వ్యయంతో స్టేజీ షెల్టర్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్థులు కలిసి, రజాక్ చేసిన సాయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కుమ్మరి బంధు అమలు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి(శాలివాహన) కులస్తులకు కూడా కుమ్మరి బంధు పథకం ఏర్పాటు చేస ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్ డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కుమ్మరికుంటలో ఆ సంఘం నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపుమోహన్ హాజరై మాట్లాడారు.గ్రామాల్లోని గ్రామ దేవత దేవాలయాలలో కుమ్మరి కులస్తులను పూజారులుగా నియమించాలని, ప్రతి నియోజకవర్గం కేంద్రంలో కుమ్మరి కమ్యూనిటీ హాల్ నిర్మిం ట్రైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నియోజకవర్గ కుమ్మరి(శాలివాహన) సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగాఏనుగుతల సమ్మయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఏనుగుతల ఉపేందర్, రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నార్లపురం యాకయ్య, కుమ్మరి కుంట పర్యవేక్షణ కన్వీనర్ గా నార్లపురం నాగరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనుగుతల యాదగిరి , రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఏదునూరి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్చార్జి ఏ.దునూరి రజినీకాంత్, పాలకుర్తి పట్టణ నాయకులు ఎనుగుతల అశోక్, వెంకటేష్, నార్లపురం నాగరాజు, రమేష్, ఎనుగుతల రవి, ఎనుగుతల నాగన్న, ఎనుగుతుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1999-2000 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు కంప్యూటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాజియారాణి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలకు గుర్తుగా కంప్యూటర్‌ను బహుకరించడం అభినందనీయమని, వారు చదువుకున్న పాఠశాలకు ఇంకా పాఠశాలకు అవసరమైన పరికరాలను తనవంతు సహాయంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడేపల్లి సోమన్న, సారయ్య, రఘుపతి, సతీష్, ముత్యాలు, మంజుల, ఉమారాణి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కంటి వెలుగును నాణ్యతతో నిర్వహించాలి

క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలి

వివిధ వర్గాల ప్రజలకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు

ట్యాబ్ ఎంట్రీలు సమర్థవంతంగా జరగాలి

కళ్ళద్దాల స్టాక్ పై కలెక్టర్లు రెగ్యులర్‌గా రివ్యూ తీసుకోవాలి

కంటి వెలుగు శిబిరాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ-ములుగు

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను నాణ్యతతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత, సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు నిర్వహణ పై జిల్లా కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశం హాల్ నుంచి జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ వైవి గణేష్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనవరి 19, 20వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల వివరాలను వైద్య శాఖ అధికారులు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 రోజుల్లో 3,81,426 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 97,335 మందికి రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 77,142 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేశామని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్లను, సంబంధిత అధికారులను సీఎస్ అభినందించారు.ప్రతి వారం సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, శని ఆదివారాలు క్యాంపులు ఉండవని సీఎస్ తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9-15లోపు కంటి వెలుగు క్యాంపుల సమాచారం అప్ డేట్ చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా కంటి వెలుగు క్యాంపులో పర్యటించాలని, జిల్లా కలెక్టర్‌లు సదరు బృందాల ఫీడ్ బ్యాక్ తీసుకుని మరింత మెరుగ్గా కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో నిర్వహించిన 2 రోజులు క్యాంపులో 11 జిల్లాల పరిధిలో 53 శాతం పైగా కళ్ళద్దాల పంపిణీ, ఆర్డర్ అవసరం అయ్యాయని సీఎస్ తెలిపారు. జిల్లాలో ఉన్న బఫర్ బృందాలను ఉపయోగిస్తూ జర్నలిస్టులకు, ఉద్యోగులకు, పోలీసులకు, కోర్టు సిబ్బంది, వివిధ వర్గాల వారికి ప్రత్యేక కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాలని అన్నారు. జిల్లాలో రాబోయే 15 రోజులలో బఫర్ బృందాల ద్వారా ప్రత్యేక వర్గాల కోసం క్యాంపులు ఏర్పాటు కావాలని, దీనికి అవసరమైన షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.జిల్లాలో కంటి వెలుగు క్యాంపు నిర్వహణ సమయంలో పక్కాగా ట్యాబ్ ఎంట్రీ వివరాలు నమోదుకావాలని,ప్రతిరోజూ ట్యాబ్ ఎంట్రీ పర్యవేక్షించాలని సీఎస్ సూచించారు. జిల్లాలో క్వాలిటీ కంట్రోల్ బృందాల ద్వారా ప్రతి రోజూ ఫీడ్ బ్యాక్ తీసుకొని చిన్న, చిన్న లోటుపాట్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లాలో ఉన్న రీడింగ్ కళ్ళద్దాల స్టాక్‌ను కలెక్టర్లు ప్రతి రోజూ పర్యవేక్షించాలని, అవసరమైన కళ్ళద్దాల స్టాక్ వివరాలు అందిస్తే జిల్లాలకు సకాలంలో సరఫరా చేస్తామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ కె.రమాదేవి, డిఆర్‌డిఓ నాగపద్మం, మెడికల్ సూపర్‌డెంట్లు, కంటి వెలుగు ప్రోగ్రాం ఇన్చార్జ్ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఈడీఎంలు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ అబార్షన్లు చట్టరీత్యా నేరం : డాక్టర్ నాగవాణి

నవతెలంగాణ-తొర్రూరు



లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చట్టరీత్యా నేరమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ నాగవాణి అన్నారు. శనివారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా బేటి పడావో బేటి బచావో, లింగ నిర్ధారణ నిరోధక చట్టం 1994 చట్టంపై రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్‌లకు వందేమాతరం ఫౌండేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత ఉందని, అందువల్లే ఆడపిల్లలు పుట్టకమునుపే లింగ నిర్ధారణ పరీక్షలు జరిపి అబార్షన్లు చేస్తున్నారనీ, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని, మహబూబాబాద్ జిల్లాలో అబార్షన్లు చేయడానికి, దత్తతలు ఇవ్వడానికి మధ్యవర్తులుగా ప్రైవేటు ప్రాక్టీషనర్స్, ఆర్ఎంపీలు మధ్యవర్తులుగా ఉంటున్నారని, తొర్రూరు డివిజన్లో ఆర్ఎంపీలు బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు.అనంతరం తొర్రూర్ సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరైనా రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ సెంటర్లు నడిపితే అలాగే ప్రైవేటు,ఆర్ఎంపీలు అబార్షన్లు చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎస్సై రాజు, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ లక్ష్మీ బాలల సంక్షేమ అధికారులు వీరన్న, నరేష్,మండల కోఆప్షన్ సభ్యుడు షేక్అంకుష్, సర్పంచ్ లింగన్న గౌడ్, వెంకన్న, ఆర్.ఎం.పిలు నవీన్, విద్యాసాగర్,చైల్డ్ లైన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మినీ జాతర పనులు ముమ్మరం

నవతెలంగాణ-తాడ్వాయి

వనదేవతల సమ్మక్క సారలమ్మ చిన్న జాతర పనులు జోరందుకున్నాయి. మినీ జాతర (మండే మెలిగే పండుగ) సమీపించడంతో వివిధ శాఖల అధికారులు పనుల్లో వేగం పెంచారు. తాడ్వాయి నుండి మేడారం ఆర్ అండ్ బి రోడ్డు గతంలో వర్షాలకు డ్యామేజ్ కాగా రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ నుండి హరిత హెూటల్ రెడ్డి గూడెం వరకు ఉన్న రోడ్డు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్యాచ్ వర్కు కొనసాగుతున్నాయి. డిపిఓ వెంకయ్య దగ్గర ఉండి శానిటేషన్ సంబంధించిన పనులను చూసుకుంటున్నారు. కొంగలమడుగు, గుడ్డేలుగులగుట్ట వద్ద గల రెండు డంపింగ్ యార్డ్ లను శుభ్రం చేసి క్లీన్ అండ్ గ్రీన్‌గాఉంచారు. 200 మంది శానిటేషన్ చేసే వర్కర్లను, ఒక్క టీంకు పది మంది చొప్పున 20 టీమ్లను ఏర్పాటు చేసి, మినీ జాతర శానిటేషన్‌కు సిద్ధమయ్యారు. ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో మేడారంలోని 24 సులబ్ కాంప్లెక్స్‌లను శుభ్రం చేసి అందుబాటులో ఉంచారు. ఐటీడీఏ జీసీసి డివిజన్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి దగ్గర ఉండి ఆర్డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ పనులు నిర్వహిస్తున్నారు. 195 బోర్ వెల్స్‌లకు గాను, మినీ జాతరకు అవసరమయ్యే బోర్వెల్స్‌లను మరమ్మతులు చేపట్టారు. పైప్ లైన్లను, మినీ వాటర్ ట్యాంకులు బాత్రూం గార్డ్స్ కూడా మరమ్మతులు చేశారు. మేడారం గద్దెల వద్ద లైటింగ్ పనులు, విద్యుత్ పనులు పూర్తయ్యాయి. మేడారం గద్దెల ప్రాంగణం రంగురంగుల విద్యుత్ దీపాలతో విరజింబుతుంది. గిరిజన సంక్షేమ శాఖ ఈఈ హేమలత, జీసిసి డివిజనల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, ఐటిడిఏఓ దామోదర స్వామి, బుక్యలాల్ డిఎస్ఓ, డిడి పోచం అధికారులు, ఎండోమెంట్ డివో రాజేంద్రం, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావులు మేడారంలో ఉండి భక్తులకు అవసరమయ్యే సౌకర్యాలు దగ్గరుండి పనులు నిర్వహిస్తున్నారు.





పేదల అధీనంలో ఉన్న భూములకు పట్టాలివ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ డిమాండ్



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో గత కొంతకాలంగా పేదలు చేస్తున్న పోరాటాలను గుర్తించి,వారికి ఆ భూముల్లో హక్కులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ సమావేశం శనివారం సింగారపు రమేష్ అధ్యక్షతన పట్టణ కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జరుగగా ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో తాను చేసిన వాగ్దానాలను మరిచిపోయినందున ప్రజలు ప్రత్యక్ష పోరాటాల్లోకి వస్తున్నారనీ, ప్రజలు చేస్తున్న ఈ పోరాటం రాజ్యాంగబద్ధమైన దేనని ఆయన అన్నారు. నిలువ నీడ కోసం, తన కుటుంబాన్ని నిలబెట్టుకోవడం కోసం చేస్తున్న పేదల పోరాటం, ప్రభుత్వం యొక్క వేల కోట్ల రూపాయల ఆస్తులను కొల్లగొట్టేదేమీ కాదన్నారు. పేదల పోరాటాన్ని గుర్తించి వారికి పట్టాలు ఇవ్వాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఇతర ప్రజాసంఘాల మద్దతుతో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దళిత బంధు పేరుతో జరుగుతున్న అవినీతిని అరికట్టి, దళితులందరికీ ముఖ్యమంత్రి చెప్పినట్టు దళిత బంధు పథకాన్ని వర్తింపజేసి నిధులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏదునూరి వెంకట్రాజం, ఆఫీస్ బేరర్లు ఎన్న పూస కుమారస్వామి, పొద్దుటూరు ఉపేందర్, సోమసత్యం, గంగాపురం మహేందర్, వడ్లకొండ సుధాకర్, పలాస కిష్టయ్య, గోసంగి శంకరయ్య, రెడ్డి రాజుల నారాయణ, కాకర్ల బాబు, మల్లేశం, చిరంజీవి, ఉప్పలయ్య, నాగేషు, పుల్ల రాజేశ్వరి, ఏం రేణుక, గడ్డం రేణుక, కుంభం రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలను తలపిస్తున్నాయి

ప్రతి ఏడాది పెరుగుతున్నక్రీడాకారులు - నవీన్ రావు కృషి అభినందనీయం - మానుకోట ఎంపీ మాలోత్ కవిత



నవతెలంగాణ-మరిపెడ

మారుమూల పట్టణమైన మరిపెడలో జరుగుతున్న ఈ షటిల్ టోర్నికి విశేష స్పందన లభిస్తోందని, దీంతో జాతీయ స్థాయిలో మరిపెడ, మరిపెడ బ్యాట్మింటన్ క్లబ్ ప్రఖ్యాతి గాంచింది. ఇక్కడ జరిగే పోటీలు జాతీయ స్థాయిని తలపిస్తున్నాయని మానుకోట ఎంపీ మాలోత్ కవిత అన్నారు. శనివారం ఆమె మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఆడిటోరియం, బ్యాట్మింటన్‌క్లబ్‌లో జరుగుతున్న 14 షటిల్ టోర్నిని తిలకించేందుకు ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి వచ్చారు. హెూరాహెూరీగా, రసవత్తరంగా జరుగుతున్న క్రీడలను చూసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంత చిన్న పట్టణంలో ఇంత పెద్ద కట్టడం నిర్మించాము. దీనికి తగిన ఆదరణ లభిస్తుందన అన్న సంశయాన్ని అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్ల పాల్గొనటంతో పటాపంచలైందన్నారు. దేశంలోనే పేరుగాంచిన పుల్లల గోపిచెంద్ అకాడమి ప్లేయర్లు ఇక్కడ పాల్గొనటం గర్వించదగ్గ విషయమన్నారు. ఇక్కడ పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు ఈ ఆడిటోరియంను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించబడింది అని వారి మనోభావాలను సోషల్ మీడియాలో పంచుకుంటుండటం మరిపెడకు మరింత కీర్తిని తెచ్చి పెడుతుందన్నారు. ప్రియతమ నేత డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చొరవతో అనతి కాలంలోనే ఈ స్టేడియం నిర్మితమై, జాతీయ పోటీలకు వేదిక కావటం, విజయవంతంగా ఇంతటి పోటీలను అన్ని విభాగాల్లో విజయవంతం చేస్తూ నడిపిస్తున్న నవీన్ రావుకు అభినందనలు తెలియజేశారు. పోటీలను ఏర్పాటు చేయటం ఓ విషయం అయితే ఇక్కడికి వచ్చే జాతీయ స్థాయి క్రీడాకారులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా భోజనం, వసతి ఏర్పాట్లు కల్పించటం అభినందనీయమన్నారు. 14ఏళ్లుగా సొంత ఖర్చులతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నవీన్ రావు నిర్వహిస్తున్నారని, వీలైతే ఇంతటి మహా టోర్నిలో తాము కూడా అన్ని సహాయ సాకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, భారాసా జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్, మునిసిపల్ చైర్మెన్ గుగులోత్ సింధూర రవినాయక్, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, భారాసా నాయకులు నారెడ్డి చందు, మాజీ జడ్పీటీసీ బాల్ని మాణిక్యం, రైతు సమన్వయ సమితి సభ్యులు కాలు నాయక్, టోర్నీ ఆర్గనైజర్స్ అజయ్, ఖాదర్, ముఖేష్, అజ్మీర రెడ్డి, జాటోత్ బాలాజీ, దుస్స నర్సయ్య, దిగజర్ల శ్రీను, వార్డు కౌన్సిలర్లు శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి బద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, హతిరాం, పరశురాములు, గందసిరి ఉపేంద్ర లింగమూర్తి, కౌసల్య గణేష్, కోఆప్షన్లు ఉప్పల నాగేశ్వర్ రావు, మక్సూద్, ఖైరున్ హుస్సేన్, శ్రీలతా లక్ష్మినారాయణ, బారాసా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ

నవతెలంగాణ-పాలకుర్తి



జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని పెద్ద తాండ (కె) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు లావుడియ శ్రీను, లావుడియ అనిల్, లావుడియ విజయ్ గుగులోతు నరహరిలు 13 వేల రూపాయల విలువగల పలకలు ,బూట్లు, పండ్లు శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ లావుడియ శాంతమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలిత శివజ్యోతి

నవతెలంగాణ-ములుగు



ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోకదాలత్‌లో రాజీదగ్గ అత్యధిక కేసులను పరిష్కరించే విధంగా వివిధ శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పివిపి లలిత శివజ్యోతి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల సూచనల మేరకు ఫిబ్రవరి 11న ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులు సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారిని ఎటువంటి ఒత్తిడిలకు గురి చేయకుండా రాజీమార్గం ద్వారా వారి కేసులను పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి టి.మాధవి, అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్, సిసిఆర్బి డిఎస్పీ యస్ సుభాష్ బాబు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

148 పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు

జిల్లా విద్యాశాఖ అధికారి పాణినీ, సమన్వయకర్త బద్దం సుదర్శన్ రెడ్డిలు వెల్లడి

నవతెలంగాణ-ములుగు

జిల్లా లోని 147 ప్రాథమిక పాఠశాలలో, ఒక ప్రాథమికోన్నత పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆధర్యంలో పాఠశాల గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. శనివారం మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలో 16, గోవిందరావుపేటలో 12, కన్నాయిగుడెంలో 12, మంగపేటలో 17, ములుగులో 20, తాడ్వాయిలో 16, వెంకటాపూర్‌లో 16, వాజేడులో 20, వెంకటాపురంలో 20 పాఠశాలలో గ్రంథాలయాలు ఎర్పాటు చేస్తామని చెప్పారు. పిల్లల స్థాయిని అనుసరించి గ్రంథాలయ పుస్తకాలను అందచేయటం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులలో పఠనాసక్తిని పెంచడానికి గ్రంథాలయాలు ఉపయోగ పడతాయని చెప్పారు. పాఠశాల గ్రంథాలయాల ఏర్పాటు సమన్వయ కర్త బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు పాఠశాల రోజువారీ ప్రణాళికలో తప్పని సరిగా గ్రంథాలయముకు ఒక పీరియడ్‌ను కేటాయించాలని సూచించారు. గ్రంథాలయ నిర్వహణ బాధ్యతను ఒక ఉపాధ్యాయుడికి, విద్యార్థులకు అప్పగించాలని చెప్పారు. సెలవు రోజుల్లో విద్యార్థుల ఇంటికి కూడా పుస్తకాలను ఇవ్వాలని చెప్పారు.విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెరుగుదలకు ఉపయుక్తంగా ఉంటాయి అని, కాలీ సమయం సద్వినియోగం కావడానికి, పఠన అభిరుచి పెరగడానికి, సహాయపడుతుంది అని చెప్పారు. కథలు, గేయాలు, కాల్పనిక సాహిత్యం, జీవిత చరిత్రలు, పర్యావరణం, సాంస్కృతి, విలువల మీద అవగాహన కలిగే పుస్తకాలు ఈ గ్రంథాలయంలో ఉంటాయని చెప్పారు.

ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

రన్నర్ అప్‌గా మీడియా టీం-విజేతగా ఫారెస్ట్ టీం



నవతెలంగాణ-ములుగు

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసాయి. జిల్లా ఉద్యోగులు, పాత్రికేయులు క్రికెట్ టోర్నమెంట్‌లో ఉదయం సెమీఫైనల్‌లో కలెక్టరేట్ టీం వర్సెస్ మీడియా టీం తలపడగా మీడియా టీం ఫైనల్ కు చేరుకుంది. మధ్యాహ్నం అటవీ శాఖ వర్సెస్ పంచాయతీరాజ్ శాఖ సెమీ ఫైనల్‌లో తలపడగా అటవీ శాఖ ఫైనల్‌కు చేరుకుంది. అటవీ శాఖ ఫారెస్ట్ టీం మీడియా టీం ఫైనల్లో తలపడగా ఫారెస్ట్ టీం విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుపొందింది.రన్న రప్‌గా మీడియా టీం నిలిచింది. వీరికి జిల్లా కలెక్టర్ యస్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా ట్రోఫీ మెమెంటోస్ అందజేశారు. రెండు రోజులుగా ఈ టోర్నమెంట్ రసవత్తరంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లయ్య, వేణు, జగదీష్, నాగేందర్, నరేష్, రమేష్, శ్రీనివాస్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు


నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వ హాస్పిటల్‌ల ద్వారా ఏజన్సీలో ఉన్న ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు.మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌ను శనివారం సందర్శించి హాస్పిటల్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందించడానికి అనేక సార్లు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారాలను కోరగా స్థానిక హాస్పిటల్‌కు ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్, యూరాలజీ, పిడియాట్రిక్, డెంటల్, చెస్ట్ తదితర విభాగాల ప్రత్యేక వైద్యులను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా వైద్యులను ఏర్పాటు చేసిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ హాస్పిటల్‌లో అధునాతన వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్ పరికరాల కోసం ఎమ్మెల్యే కోటలో మంజూరు అయిన 30 లక్షల రూపాయల సిడిపి నిధులను హాస్పిటల్‌కు కేటాయించినట్లు తెలిపారు. సియం కేసీఆర్ జిల్లాకు మెడికల్ కాలేజ్, నర్సింగ్ కళాశాలలు మంజూరు చేయడం పట్ల అభినందనలు తెలిపారు.త్వరలోనే అధునాతనమైన పరికరాలు ఏర్పాటు చేసి మంత్రులు, ఎంపి, జిల్లా కలెక్టర్‌లతో కలిసి ఆస్పత్రి భవనాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. మండల ప్రజల సూచనల మేరకు హాస్పిటల్ లో పోస్ట్ మార్టమ్ గది ఏర్పాటు చేయాలని జిల్లా సూపరింటెండెంట్ బి.వెంకట రాములుకు సూచించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్య బృందం ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి రోగులకు కళ్ల అద్దాలు అందించారు.ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, బి.మోతీలాల్, ఆర్.శంకర్, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్,కో-అప్షన్ సభ్యులు ఖదీర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ టి.రాజేష్, వైద్య బృందం రాజేష్ కుమార్ జాదవ్, పి.జ్యోతి,టిఆర్ఎస్ నాయకులు జి.లక్ష్మణ్ నాయక్, పి.రాధాకృష్ణ, యం.శ్రీనివాస్, ఎస్.నరసింహ, ఉమేష్, ఆలయ కమిటి చైర్మెన్ బి.అమర్ చంద్, వి.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

బిజెపి మాజీ మండల అధ్యక్షునికి ఘన సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు



బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కారపోతుల చంద్రమౌళి గౌడ్ కు శాలువాతో ఘన సన్మానం చేసినట్లు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వీరవెల్లి సురేందర్ రెడ్డి జిల్లా నాయకుడు వెలుకోచి నాగేశాస్త్రిలు తెలిపారు. మండల కేంద్రంలోని కారు పోతుల చంద్రమౌళికి శాలువాతో ఘన సన్మానం చేసి పార్టీ అభివృద్ధికి చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకునే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీకి అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల దేవరాజు, నేతాజీ రఘుపతి, యాకన్న, సారంగం, రాములు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





అందరిలో సహాయ దృక్పథం ఉండాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

సమాజంలో సాటి మనిషి కి సహాయం చేయాలని దక్ప థం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని టిఆర్ఎస్ మండల నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అక్కల్ చెడ గ్రామా నికి చెందిన లావుద్య దేవ్‌సింగ్ గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు పూర్తిగా దగ్ధమై నేలమట్టం కావడంతో విషయం తెలుసుకున్న కష్ణ చైతన్య , బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.25 వేల నగదును అందజేశా రు. అంతేకాకుండా జెడ్పి ఫ్లోర్ లీడరు పెద్ది స్వప్నకు విషయాన్ని తెలియజేశారు. వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల నగదు అందిం చారు. అనంతరం సంఘటనను క్లైమ్‌చేయించి బాధితునికి డబుల్ బెడ్ రూమ్ నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, సర్పంచ్ కుండే మల్లయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి జనుతుల రాంరెడ్డి, వార్డ్ మెంబర్లు శ్రీధర్ రెడ్డి, ఉపేందర్, నర్సింగరావులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం పత్రిక



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ లో రామలింగేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తం భ కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, జడల కృష్ణ, రామసాని కృష్ణ, గొల్లపెల్లి మహేందర్ తదితరులు ఉన్నారు.

రైతు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న జరిగే రైతు నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. నగరంలోని అబ్బనికుంటలో గల రైతు భవన్ లో శనివారం ఏఐకెఎంఎస్ జిల్లా బాధ్యుడు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్, ఏఐకెకెఎంఎస్ ప్రతినిధి వల్లందాస్ కుమార్ లు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర చట్టాన్ని చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని, రుణ విమోచన చట్టాన్ని చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 26న వరంగల్ రైల్వే స్టేషన్ నుండి నిర్వహిస్తున్న వాహన ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు ఉద్యమించి సాధించిన విజయం స్ఫూర్తితో రైతు సమస్యలు పరిష్కారమయ్యే వరకు కలిసి కట్టుగా పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఓదెలరాజయ్య,ఐలయ్య,సుంచుజగదీశ్వర్,బోళ్లఎల్లయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్



నవతెలంగాణ-కాజీపేట

ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్ దోదపడుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని కమ్యూనిటీహాల్లో శనివారం కుంగ్‌ఫూ ఫెడరేషన్‌ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కుంగ్‌ఫు అసోసియేషన్ అధ్యక్షతన రెఫరీ సెమినార్ కార్యక్రమం జరిగింది. కార్యక్రకు ముఖ్య అతిథిగా బండ ప్రకాష్ హాజరైప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుంగ్‌ఫూ మార్షల్‌ఆర్ట్స్ ఎస్జిఎఫ్ఐలో చోటు సంపాదించుకోవడం ఆనందంగాఉందన్నారు. సమాజంలో ప్రస్తుతం బాలికలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించుకునేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. మాస్టర్లు వి ద్యా ర్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. రిఫరీ శిక్షణకు ఐదు రాష్ట్రాల నుండి హాజరైన మాస్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే జాక్ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, స్టేషన్ మాస్టర్ బానోతు బాలరాజు, కెఎఫ్ఐ ఫౌండర్ మాస్టర్ కంటేశ్వర్, ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కార్తీక్ డీకే, సీనియర్ మాస్టర్లు కిషోర్, కుమార్ స్వామి, రాజేందర్, మోహన్, సారయ్య, నాగేశ్వరరావు, సతీష్, శ్రీరామ్ , శ్యాం కుమార్ , రామకష్ణ , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల26న ప్రారంభం కానున్న అరూరిగట్టుమల్లు ఫౌండేషన్ క్రికెట్ టోర్న మెంట్ గోడపత్రికను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కుమారుడు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఆరూరి విశాల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. అనంతరం క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సింగులాల్, యంపీపీ కమల,సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్, వైస్‌ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, గట్టుమల్లు ఫౌండేషన్ ప్రతినిధులు సీపీ.రాజు, కాత్రోజు రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, మండల యూత్ అధ్యక్షులు గూడనరేందర్ వర్మ, సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జనవరి 26నుండి జరుగనుంది. అందులో భాగంగా శనివారం వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండలం మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో క్రీడామైదానాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియాఇంచార్జ్, అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ సెక్రెటరీ అరూరి విశాల్ పరిశీలించారు. వీరితోపాటు ఆలయ మాజీ చైర్మన్ మునిగల సంపత్ కుమార్, ఎంపీటీసీ కల్పన మధుకర్, ఐనవోలు సోషల్ మీడియ ఇంచార్జ్ గూబ అరుణ్‌కుమార్, మండల యూత్ అధ్యక్షులు మరుపట్ల నరేష్, స్థానిక సర్పంచ్ కుమారస్వామి, గ్రామఅధ్యక్షుడు పరమేష్, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి : సీఐ



నవతెలంగాణ-ధర్మసాగర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులను స్మరించుకోవడం శుభపరిణామమని సిఐ ఒంటేరురమేష్ అన్నారు. శనివారం మండలకేం ద్రం లోని పోలీస్‌స్టేషన్ ఆవ రణం లో బొడ్డు ధనంజయ్ రావు భారతరత్న బోధిసత్వ డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వారిపై గీతావిష్కరణ కార్యక్రమా గోడపత్రికను వారి చేతుల మీదగా మొదటి ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత మహనీయులను స్మరించుకొని వారి ఆశయసాధనకు కృషిచేయాలన్నారు. జనవరి 26న మనం 74వ గణతంత్ర దినో త్సవాన్ని పురస్కరించుకొని గొప్పగా జరుపుకోవడమే కాకుండా అందుకు కారకు లైన మహనీయులను స్మరించుకోవాలన్నారు.

ఈ వేడుకలకు ముందు ఈనెల 24న సాయంత్రం ఐదున్నర గంటలకు జడ్పీహెచ్ఎస్ ధర్మసాగర్ బాలికల పాఠ శాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పైన బొడ్డు ధనుంజయ్ రావు రచించిన టువంటి పాటను ఘనంగా ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో బాంమ్ సేపు జిల్లా కోఆర్డినేటర్ బొడ్డు ప్రసాద్, బామ్ సేఫ్ జిల్లా కో కన్వీనర్ ఇ సంపల్లి రమేష్, బీఎస్పీ పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాహు ల్ రాయి, కొట్టే చార్లెస్, బాలస్వామి, గాజుల సదానంద తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు ఇచ్చిన హామీని సీఎం నిలబెట్టుకోవాలి



ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జీ మంద కుమార్

నవతెలంగాణ-హన్మకొండ

అనాథలను పూర్తిగా ప్రభుత్వమే ఆదుకుంటుందని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంద కుమార్ డిమాండ్ చేశారు. అనాథలను ప్రభుత్వం ఆదుకుని అనాథలకు అండగా ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ ఎంపీ పసునూరిదయాకర్‌కు తమ నివాసంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం మంద కుమార్ మాట్లాడుతూ 2015 లో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దగ్గరికి వచ్చి తమ బాధను తెలిపి తమను ఆదుకో వాలని కోరిన అనాథలకు ముఖ్యమంత్రి మాట్లా డుతూ అనాథ పిల్లలు అందరూ ప్రభుత్వ పిల్లలని వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా విద్య, వైద్యం అందిస్తుందని వారికి స్మార్ట్ కార్డులు ఇస్తుందని మరియు అనాథ పిల్లలు చదువుకై ప్రతి జిల్లాకు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. హామీ ఇచ్చి ఇప్పటికీ 8 ఏళ్ల గడుస్తున్నా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని కనీసం అనాథ పిల్లల కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ నాయకులు వేల్పులసూరన్న మున్నూరుకాపు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందికంట్ల విజయ్ మాదిగ, జిల్లా ఇంచార్జి మంద రాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ, జిల్లా కన్వీనర్ బండారి సురేందర్ మాదిగ, కుమ్మరి మల్లేష్ మాదిగ, మంద వర్ధన్‌మాదిగ, మచ్చ వశిష్ఠమాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : అనాధ పిల్లలకు ప్రభుత్వమే ఉచిత విద్య వైద్యం అందించి అండగా ఉంటామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఈర్ల కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

కార్యక్రమంలో ఎంఎస్పి వరంగల్ తూర్పు కో-కన్వీనర్ కలకోట్లగిరి, ఖిలావరంగల్, వరంగల్ మండల కన్వీనర్లు కోట రాజు, గంగారపు మల్లన్న, ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పిఎస్ ప్రతినిధులు గజ్జి రాజు, శేఖర్, రవి, నారాయణ, సాయి, దేవి, సచిన్ పాల్గొన్నారు.

ప్రజల చేతిలో బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు



నవతెలంగాణ-పరకాల

ప్రజల చేతిలో భారత్ రాష్ట్ర సమితికి తగిన మూల్యం తప్పదని బిజెపి పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పెసర విజయచందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి జాతీయ కౌన్సిల్ , నెంబర్ చేరికల కమిటీ కన్వీనర్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఈనెల 23న పరకాలలో పర్యటిస్తున్న సందర్భంలో నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల నుండి కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నుండి భారీ చేరికలు ఉండబోతున్నాయని అన్నారు. అదేవిధంగా పరకాలలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. నడికుడ మండల కేంద్రం నుండి భారీ మొత్తంలో 200 బైక్‌ర్యాలీని చేపడుతూ పరకాల మీదుగా స్థానిక లలిత ఫంక్షన్‌హాల్‌లో భారీ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. సభను విజయవంతం చేసేందుకు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, నాయకులు డాక్టర్ సంతోష్ కుమార్ మార్త బిక్షపతి, మేకల రాజవీర్, ఎర్రం రామన్నగురు ప్రసాద్, ఆర్పి జయంతి లాల్, రాజభద్రయ్య ,పుట్ట రవీందర్ ,పురుషోత్తం రాంబాబు, కౌన్సిలర్ పూర్ణ చారి ,నిరంజన్ సోమరాజ్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బడులకు ధీటుగా ప్రభుత్వ బడులు



నవతెలంగాణ-ఐనవోలు

ఉడుతగూడెం ప్రాథమిక పాఠశాల లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ప్రతినెల మూడవ శనివారం నిర్వహించవలసిన సమావేశం హెచ్ఎం చుంచుకాల లింగారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాఠశాలలో అమలవుతున్నటువంటి తొలి మెట్టు(ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం గురించి, ఎఫ్ఏ-3లో వారి పిల్లలకు వచ్చిన మార్కులు, గ్రేడులు తెలియచేశారు.ఈ సంవత్సరం పాఠశాలకు గ్రాంట్స్ కింద తొలిదశలో పదివేల రూపాయలు రావడం జరిగింది. వీటిని కిటికీలు, ఆట వస్తువులు, మోటార్ రిపేరుకు ఇతరతరా ఖర్చులకు వినియోగించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు లింగారావు వివరించి చెప్పి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ చిలుముల రమేష్ మాటాడుతూ మా పిల్లలు ఇదివరకంటే ఆంగ్లం,గణితంలో మెరుగైనారని తెలిపారు.

అలాగే బరిగెల రాధిక మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లలతో పోటీపడి చదువుతున్నారని ప్రాజెక్టు వర్కులు చేస్తున్నారని, తమ పిల్లల యొక్క ప్రగతిపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి, తల్లిదండ్రులు ఇల్లందుల రాజు,చిదురాల మమత, ఆకులపల్లి రవి పాల్గొని మాట్లాడారు.

మిర్చి పంటపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో నడికూడ ఎఫ్పివో ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ పి ప్రోగ్రాంలో భాగంగా పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సమక్షంలో మిరప పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఎస్ ఎస్ ఎస్ పి కన్సల్టెంట్ ఉపేందర్ రెడ్డి, నడికూడ ఎఫ్పివో మేనేజింగ్ డైరెక్టర్ పీరమల్ల మల్లారెడ్డి, డైరెక్టర్లు నారగాని రమేష్, సంగాని శ్రీను, సీఈఓ బియ్యాల ప్రశాంత్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ ఊర సతీష్ రావు, సంగాని వేణు, రైతు సమన్వయ సమితి మెంబర్ వంకే రాజయ్య, నేవారుగొమ్ముల రవీందర్‌రావు, కొక్కిరాల సంపత్ రావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఎస్‌సి విద్యార్థులకు శనివారం సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు జూపాక రత్నప్రణయ్, ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్‌లు మాట్లాడుతూ భవిష్యత్తులో ఏది సాధించాలన్న చదువు ముఖ్యమని మరి కొద్ది రోజుల్లో 10వ తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి జీవిత లక్ష్యాలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినసంస్థ ప్రతినిధులను హెచ్ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, సిబ్బంది శాలువాతో సత్కరించి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గండి ఆనంద్, ప్రదీప్, అల్లం నాగరాజు, సందీప్, నరేష్, సుధాకర్, రాజమౌళి, రంజిత్ పాల్గొన్నారు.

బాణాసంచా పేల్చి కాంగ్రెస్ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజల ఆస్తులను కబ్జా చేసి, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో భూకబ్జాలకు పాల్పడిన బీఆర్ ఎస్ 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ ను ఈ రోజు 14రోజుల రిమాండ్ పై ఖమ్మం జైలుకు తరలించిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు హన్మ కొండ చౌరస్తా లో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసారు.రాబందుల లాగ ప్రజలను పీక్కుతింటున్న బీఆర్ ఎస్ కార్పొరేటర్ వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల నుండి నాయకుల నుండి ప్రజల ఆస్తులకు , ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా సంపాదిస్తున్న బిఆర్ ఎస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెవుతారు అని తోట పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో అలువాల కార్తీక్ , మాడిశెట్టి సతీష్, కొల్లూరి సాయి రాజ్, చందు, కొత్తపల్లి శివ, రాహుల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన జాతీయ యువ పురస్కార గ్రహీత జక్కి శ్రీకాంత్



నవతెలంగాణ-వర్ధన్నపేట

హైదరాబాదులోని గాంధీభవన్‌లో శనివారం పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని జాతీయ యువ పురస్కార గ్రహీత జక్కి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జాతీయ యువ పురస్కారం తీసుకున్న జక్కి శ్రీకాంత్‌ను పిసిసి అధ్యక్షులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే జక్కి శ్రీకాంత్‌ను జాతీయస్థాయిలో నిలబెట్టాయని ఇంత విజయాన్ని సాధించిన శ్రీకాంత్‌కు పిసిసి తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జక్కిశ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయ యువ పురస్కా రం వచ్చిన సందర్భంగా పిసిసి అపాయింట్మెంట్ కొరకు ఫోన్ చేసిన క్షణమే తన అమూల్యమైన సమయాన్ని నాకోసం కేటాయించి నన్ను సన్మానించిన పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తానని రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రయాణిస్తానని అన్నారు.

అభివృద్ధి ముసుగులో దోపిడీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని రిజర్వాయర్‌లో జరుగుతున్న రేగడి మట్టి దందా అక్రమార్కులు రెచ్చిపోతూ దోపిడీ చేస్తున్నారని,కేవలం అభివృద్ధి ముసుగు లో దోపిడీ చేస్తున్నారని కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపె ల్లి దేవేందర్ రావు ఆరోపించారు. మండలంలోని ఏనుగల్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడా రు. మంత్రి స్వంత ఊర్లో జరుగుతున్న ఈ అక్రమదందాను ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నా పోలీస్ వ్యవస్థ, ఐబి అధికారులు సైతం పట్టించుకోవడం లేదని అన్నారు. లారీల్లో రాత్రులు అధికలోడుతో వెళ్తున్న సమయంలో ప్రయాణీకులు,వాహన చోదకులు భయభ్రాంతులకు లోనవుతున్నారన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆస్తి తగాదాలతో కట్టుకున్న భార్యపై హత్యాయత్నం

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఆస్తి పంపకాల గొడవలు జరుగుతున్న క్రమంలో కట్టుకున్న భార్యపై హత్యాయత్నం చేసిన సంఘటన వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. బాధిత మహిళ కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఓర్సు రామచంద్ర కు ముగ్గురు భార్యలు ఉన్నారు. చిన్న భార్యను ఎల్లమ్మ తో గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఎల్లమ్మతో తగాదా జరిగింది. దీంతో కోపోద్రికుడైన రామచంద్రు ఎల్లమ్మపై కొడవలితో దాడి చేయగా పొట్ట భాగంలో రెండుగా చీలిపోయి తీవ్ర రక్తస్రావం జరిగింది. కొన ఊపిరితో ఉన్న ఓర్సు ఎల్లమ్మను చికిత్స నిమిత్తం వరంగల్ నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మూడవ భార్య ఎల్లమ్మ కుమార్తె సంపంగి పూజిత ఫిర్యాదులో పేర్కొన్న మేరకు ఓర్సు రామచంద్రు, మొదటి భార్య కుమారుడు ఓర్సు రవి, రెండో భార్య కుమారుడు ఓర్సు గంగరాజు, అల్లుడు శివరాత్రి రవి, స్వప్న, మేనత్త వల్లపు సావిత్రిలు తన తల్లి ఎల్లమ్మను గడ్డపారతో తలపై కొట్టి కొడవలితో కడుపులో దాడి చేయడంతో పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయని పూజిత తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన ఎల్లమ్మను నగరంలో ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పూజిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



దళితబంధుకు ఎగనామం : సీపీఎం



నవతెలంగాణ-ఐనవోలు

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్) సిపిఎం చేస్తున్న పోరాటాలకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా చేస్తున్న విధానాలకు ఆకర్షితులై 20 కుటుంబాలు పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరారు. వారిని మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, మండల కమిటీ సభ్యులు ముల్కలగూడెం సర్పంచ్ బండి పర్వతాలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం, మతోన్మాదులకు, పెట్టు బడిదారులకు భూస్వాములకు, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిక్కచ్చిగా పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న భూ బకాసురుల దగ్గర నుండి భూముల రక్షణ కోసం ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేని పేదలను సమీకరించి అట్టి భూములలో గుడిసెలు వేసి పేదలకు అండగా నిలుస్తున్నాం అన్నారు. నిరంతరం ఈ సమాజం మార్పు కోసం ప్రజల జీవన విధానంలో మార్పు రావాలని కోరుకుంటున్నామన్నారు.నిరంతరం సిపిఎం పార్టీ కార్యకర్తలు, ప్రజలకు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం దళిత బం ధుకు రూ.17,700 కోట్లు కేటాయించి దళితులకు ఇవ్వకుండా ఎగనామంపెట్టే ప్రయత్నం చేస్తుందని లింగయ్య అన్నారు. వెంటనే దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు.చేరిన వారిలో మాదాసి సుధాకర్, మాదాసి సంతోష్ కుమార్, మేకరీ మోహన్ రావు, మాదాసి సలీం రాజు, మచ్చ వేణు, బిర్రు శ్రీధర్, మచ్చ జోసెఫ్, మాదాసి ప్రవీణ్, మాదాసి సుజిత్, సింగారపు భరత్, మాదాసి ప్రశాంత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి నారాయణరెడ్డి, వి ఉప్పలయ్య, రాయపురపు కొమురయ్య, కవిత, జక్కుల నర్సయ్య,లెంకల నర్సయ్య పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను పరామర్శించిన ఎంపీ పసునూరి



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో ప్రమాదవశాస్తు కాలికి గాయం అయి విశ్రాంతి తీసుకుంటున్న ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును ఐనవోలులోని ఆయన నివాసంలో శనివారం పరామర్శించిన వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ సెక్రెటరీ అరూరి విశాల్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, బుద్ధ వెంకన్న, మునిగల సంపత్ కుమార్,ఎంపీటీసీ కల్పన మధుకర్,అరుణ్, నరేష్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్లు ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను హెచ్ఎం కె.హైమావతి చేతుల మీదుగా జెడ్పీహెచ్ఎస్ ఏనుగల్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షులు దీకొండ నరసింహారావు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేద విద్యార్థులు కావున వారు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అలాగే దీకొండ నరసింహారావు మాట్లాడుతూ కష్టపడి చదివి 10/10 జిపిఎ రావడానికి ఈ ఆల్‌ఇన్‌వన్ బుక్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లూరు వెంకటేశ్వర్లు, సదయ్య, పీఆర్టీయూ మండల అధ్యక్షులు భూక్యరాములు, భారతి మేడం, పిఈటి కుమారస్వామి, ఆకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు మేకల చేరాలు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు తూముల సదానందం, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనంద్, మండల అధ్యక్షుడు ఆర్య రాజు, నాయకులు రేణిగుంట్ల సాంబయ్య, శనిగరం వెంకటేష్ అంబాల సుమన్, రవి, నరేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబోస్ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు నవీద్ డిమాండ్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 23న జరిగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకల ను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్బి) రాష్ట్ర అధ్యక్షుడు హకీమ్‌నవీద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వరంగల్ ఎల్బీనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో హకీమ్‌నవీద్ మాట్లాడుతూ దేశస్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చంద్రబో స్ జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి జనవరి 23ను దేశ్ ప్రేమిదివాస్‌గా ప్రకటించి ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనేకమంది జాతీయ నేతల వర్ధంతి, జయంతులను అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను విస్మరించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో ఏఐఎస్బి నాయకులు రోహిత్, అభిషేక్, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



నవతెలంగాణ-నల్లబెల్లి

రైతులకు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వ హించారు. మండలంలోని జాతీయ రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా 24 గంటల ఉచిత కరెంట్, అకాలవర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికల ముందు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు అందిస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చిన వ్యవసాయానికి సరైన సమయంలో కరెంటు అందివ్వకుండా రైతులను మోసం చేస్తున్నాడని అన్నాడు. రోజుకు ఆరు గంటల కరెంటు ఇవ్వడం ద్వారా రైతులు వేసుకున్న పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలా అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ పురుషోత్తం సురేష్, మండల ఉపాధ్యక్షుడు పెంతల కొమరారెడ్డి, కార్యదర్శి జెట్టి రాంమూర్తి, మండల నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి, భేతి భరత్, బత్తిని మల్లయ్య ప్రభాకర్, శివకోటి, రాజు, పైడి, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.


అన్నదానాన్ని మించిన గొప్ప దానం లేదు

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు

నవతెలంగాణ-మట్టెవాడ

అన్ని దానాలలో గొప్పదనం అన్నదానం అని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే సంస్కృతి మన భారతదేశానిదనే ఆ నానుడిని నిజం చేస్తూన్న పలని సేవాదళ్ సభ్యులు అన్నదానం చేయడం ఆదర్శనీయమని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. అమావాస్యను పురస్కరించుకొని శనివారం పలని సేవాదళ్ ఆధ్వర్యంలో భద్రకాళీ దేవాలయ ఆర్చ్ వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్నదానంతో పాటు అమావాస్య సందర్భంగా ములుగు రోడ్డు వాసవి మాత గోశాలలో గోవులకు పచ్చ గడ్డి కూరగాయలు కూడా పలని సేవాదళ్ వారు ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలని సేవాదళ్ బొడ్ల రవీంద్రనాథ్, పబ్బతి సత్యనారాయణ, అనిల్‌అవినాష్, అరవింద్ ,అమర్,కొండూరు నాగరాజు ,లావణ్య, వెంకటేశ్వరులు, అక్షయ్ ,తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



24న వాహనాల వేలం : ఎక్సైజ్ సీఐ వి శ్రీనివాసులు

నవతెలంగాణ-తొర్రూరు

వివిధ నేరాలలో పట్టుబడిన 11 వాహనాలను ఈనెల 24న ఉదయం 11 గంటలకు తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్లో వేలం నిర్వహించబడుతుందని సిఐ వి శ్రీనివాసులు శనివారం తెలిపారు. వీటిలో 9 మోటార్ సైకిళ్ళు, ఒక లారీ, ఒక కార్ ఉన్నాయని, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో వేలం నిర్వహించబడుతుందని, వివరాలకు తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన కోరారు.



ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని వినతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు, నియోజక వర్గ పరిధిలోని పాంనూర్ గ్రామంలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, కేంద్ర సహాయ మంత్రి బిఎల్ వర్మకు మర్యాదపూర్వకంగా కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ బిజెపి మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడాలని, తాము అనుకూలమంటూనే అవలంభిస్తున్న తీవ్రమైన నిర్లక్ష్యాన్ని, నాన్చివేత ధోరణిని ప్రశ్నిస్తూ ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి వర్గీకరణ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని, బిల్లు పెట్టే ఒక స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, జిల్లా కో-ఇంఛార్జి జేరిపోతుల సుధాకర్, నియోజక ఇంఛార్జి సందేన రవీందర్, మచ్చ అబ్బయ్య నలిమెల నాగరాజు, మండల ఇంచార్జ్ చాడ ఏలీయా, ఆరూరి శ్రీనివాస్ మాదిగ, గోవిందు ఇసాక్, గాదె శ్రీధర్, సంచు సురేందర్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన బిఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నిహితుడు రెడపంగి సైదులు ని బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎస్సి(ఎస్సి సెల్) కోఆర్డినేటర్(జనగామ జిల్లా పరిధి)గా నియమించినందుకు కృతజ్ఞతగా శనివారం మండల సమన్వయకర్తలు బొల్లంపెల్లి నాగేందర్ ఉడుగుల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య ని పుష్పగుచ్చం అందించి మార్యదపూర్వకంగా కలిసి తనను బిఆర్ఎస్ పార్టీ ఎస్సి కోఆర్డినేటర్‌గా నియమించినందుకు గాను రెడపంగి సైదులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపిపి జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు గణపతి ,ఎంపిటిసి సిద్దులు, రాజిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శ్రీవారి, నాయకులు మహేందర్, కనయ్య ,రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

8 గొర్రెలు మృతి చెందగా... 5 గొర్లకు గాయాలు



నవతెలంగాణ-నరసింహులపేట

గొర్రెల మందపై కుక్కల దాడికి ఎనిమిది గొర్రెల మృతి చెందగా ఐదుగుర్లకు గాయాలైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన కొమ్ము లింగయ్య రోజు మాదిరిగానే గొర్లను మేతకు తీసుకెళ్లి శుక్రవారం సాయంత్రం గొర్లను కట్టేసి ఇంటికి వెళ్ళాడు. గొర్ల మందపై కుక్కల దాడి చేయడంతో 8మృతి చెందగా 5గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. కుక్కల దాడికి బెదిరిన గొర్రెలను గమనించిన గొర్రె కాపర్లు సంఘటన స్థలానికి చేరుకొని కుక్కలను ఈ విషయం గురించి స్థానిక అధికారులకు పాలకులకు వివరించిన పట్టించుకోకపోవడంతో మృతి చెందిన గొర్రెలతో యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. గతంలో పలుమార్లు గొర్ల మందలపై కుక్కల దాడులు జరిగిన సంఘటలు అనేకం. ఎన్ని సార్లు అధికారులకు పాలకులకు విన్నవించినా వినకపోవడంతో మృతి చెందిన జీవలతో ఆందోళకు దిగారు.కనీస అధికారులు పట్టించుకోకపోవడంతో చేసేది ఏమిలేక చనిపోయిన జీవలను గ్రామపంచాయతీ కార్యాలయం ముందే వదిలి వెళ్లారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. గొర్లను కాస్తూ జీవనం సాగిస్తున్న తమకు కుక్కల దాడుల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నమన్నారు.ఈ దాడిలో తనకు సుమారు 80వేల నష్టం వాటిల్లిందని తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు

నవతెలంగాణ-ములుగు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు తెలిపారు.ములుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జనవరి 25 జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా శనివారం మండల స్థాయిలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఓటు హక్కు సర్వోత్కృష్టమైనది నేను తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకుంటాను అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు ప్రసంగిస్తూ ఓటు హక్కు గురించి ప్రజలందరికీ తెలిసే విధంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత ఆవశ్యకత గురించి తెలియజేయాలని, ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈ ఓటు హక్కు ద్వారా నిజమైన నాయకుడ్ని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వారిని ఎన్నుకోవాలని ఓటు హక్కును మంచి మార్గంలో వినియోగించుకోవాలని, నిజాయితీగా ప్రజలకు సేవ చేసే మంచి నాయకున్ని ఎన్నుకోవడం వలన మన గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం తద్వారా మన భారతదేశం మంచి మార్గంలో పయనించి అభివృద్ధిలో ప్రపంచ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబడ గలదనీ,కానీ ఈ రోజుల్లో ఓటును అమ్ముకోవడం జరుగుతుందని అలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజలకు సేవ చేసే అలాంటి వ్యక్తులకి ఓటు వేసి తద్వారా మన ప్రాంత ప్రగతికి సహకరించాలని, మంచి వ్యక్తులకే మన ఓటు వేసి అభివృద్ధి సాధించుకునేలా ప్రజలు ఓటు హక్కు కలిగిన వ్యక్తి వ్యవహరించాలని డిసిఇబి సెక్రెటరీ శ్రీమతి విజయమ్మ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాసిందాపేట ప్రధానోపాధ్యాయులు సూర్యానారాయణ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు ప్రధానోపాధ్యాయురాలు కమలాదేవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, న్యాయ నిర్ణేతలుగా బి దేవ్ సింగ్, ఎల్ నిర్మల గారు వ్యవహరించడం జరిగింది. ఈ కార్యకమంలో వీరితో పాటుగా సిఆర్పి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



కాంట్రాక్టు అధ్యాపకుల మద్దతు బీఆర్ఎస్ కే

మాదిగ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ



నవతెలంగాణ-తొర్రూరు

కాంట్రాక్టు అధ్యాపకుల మద్దతు బీఆర్ఎస్ కేనని మాదిగ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బరిగల నారాయణ తెలిపారు.శనివారం డివిజన్ కేంద్రంలో కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరిస్తామని హామీనిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను బలపరుస్తామని తీర్మానించామన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల పట్ల సీఎం కేసీఆర్ కు ప్రత్యేక శ్రద్ధ ఉందని, దానిలో భాగంగానే కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించాడని తెలిపారు. దానికి కృతజ్ఞతగా భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రతి ఎన్నికల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులు పూర్తి మద్దతును తెలుపుతామని పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలకులు చేసినటువంటి బానిస, వెట్టిచాకిరికి ప్రతిరూపమైన కాంట్రాక్ట్ వ్యవస్థను సమూలంగా రూపుమాపేందుకు 2016లో యాక్ట్ నెంబర్ 2ను సవరించి జీవో నెంబర్ 16ని విడుదల చేసి కాంట్రాక్ట్ వ్యవస్థ నుండి విముక్తి కల్పించారని తెలిపారు. కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 17న అధ్యాపకుల రెగ్యులరైజేషన్ జీవో కాపీని తొందరగా విడుదల చేసి కాంట్రాక్ట్ అధ్యాపకుల జీవితాలలో వెలుగులునింపాలని కోరారు. అదేవిధంగా పూర్తి స్థాయిలో జనరల్ బదిలీలను చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జిల్లానాయకులు పెద్దూరి వెంకటేశ్వర్లు,కందికొండ బాబు, కూన సతీష్ మరియు, కక్కెర్ల రామ్మూర్తి, లడే మహేందర్, ఉబ్బని నరసయ్య, చెన్నమల శివరామకృష్ణ, మరిపట్ల మల్లేశం, బుర్ర రవికుమార్ , మరసకట్ల అనిల్ కుమార్, కొత్త సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై సర్కారు ప్రత్యేక దృష్టి

అతి త్వరలో తొర్రూరులో ఆయిల్ పామ్ పరిశ్రమ - రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆయిల్‌పామ్ సాగుపై తెలంగాణ సర్కారు ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. శనివారం హనుమకొండలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యతో కలిసి ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ రామకష్టారెడ్డి, ఎండి సురేందర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని గోపాలగిరి గ్రామంలో ఆయిల్ ఫామ్ ఉత్పత్తుల పరిశ్రమ త్వరగా ఏర్పాటు చేయాలని ప్రతినిధులు మంత్రిని కోరగా, వేగవంతంగా నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటికే మండలంలోని హరిపిరాలలో 40 ఎకరాల్లో నర్సరీ ఏర్పాటైందని, ఆయా గ్రామాల్లో సాగు సైతం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు.ఈ సం



దర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులను ఆయిల్ పామ్ సాగువైపు మళ్లించేందుకు అవగాహన కల్పిస్తోందని, ఇప్పటికే విస్తరణ కోసం రూ.1,000 కోట్లు కేటాయించిన సర్కారు.. ఈ ఏడాది ఎంపిక చేసిన 26 జిల్లాల్లో 2 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 9.25 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని, 90 నుంచి 100 లక్షల టన్నుల లోటును దిగుమతుల ద్వారా సమకూర్చుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో 1993 నుంచి ఇప్పటి వరకు 68,440 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టారన్నారు. సరైన ప్రోత్సాహం కొరవడటంతో ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లారని గుర్తు చేశారు. సీఎం కెసిఆర్ నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ఎంతో ప్రోత్సహిస్తుందని, రైతులకు సబ్సిడీ తో మొక్కలు, డ్రిప్ వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కనీసం రెండు, మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలిగిన ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు.ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక దిగుబడి వస్తుందని,రైతులు ఆయిల్ ఫామ్ పంటను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జీఎం సుధాకర్ రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల హై స్కూల్‌ను ఏర్పాటు చేయండి

ఏర్పాటుకై ధర్నా - ప్రజా సమస్యల పోరాట పరిష్కార వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గం ముఖ్య కేంద్రం, డివిజన్ కేంద్రం అయిన తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఏర్పాటు చేయాలని తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట పరిష్కార వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జెడ్‌పిఎస్ఎస్ ముందు పోరాట వేదిక కో-కన్వీనర్లు బొల్లం అశోక్, కొత్తపల్లి రవి, సుంచు సంతోష్, ఆలకుంట్ల సాయిలులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.డివిజన్ కేంద్రమైన తొర్రూరులో వందలాది మంది విద్యార్థినిలు తన చదువును కొనసాగించుకోవటానికి అనుకూలంగా ఉండాలంటే బాలికలకు ప్రభుత్వ హైస్కూల్ ప్రత్యేకంగా ఉండాలని తమ్మెర విశ్వేశ్వరరావు కోరారు. వందలాదిమంది పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థినిలు ఉన్నారని అన్నారు. ప్రైవేటు స్కూల్స్లో ఫీజుల భారం మోయలేక ప్రభుత్వ స్కూలుకు వస్తున్న విద్యార్థినిలకు అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. సంతోషంగా ఉత్సాహంగా అన్ని వర్గాల విద్యార్థినిలు తమ చదువులను సాగించాలంటే తొర్రూర్ లో బాలికలకు ప్రత్యేక ప్రభుత్వ హైస్కూల్ కావాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రత్యేక బాలికల హైస్కూల్ డిమాండ్ అనేక వర్గాల నుండి వస్తున్న ఈ ప్రాంతం నుంచి ఎన్ని కవుతున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు,మంత్రులు, అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి పలుమార్లు తీసుకుపోయిన స్పందించడం లేదని వారు ఆరోపించారు. ప్రజాప్రతినిధులు అధికారులు తక్షణం నిర్ణయం తీసుకొని బాలికలకు ప్రభుత్వ ప్రత్యేక హైస్కూల్ ఏర్పాటు చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బందు మహేందర్, అనంతరం ఎస్ఎఫ్



ఐ డివిజన్ నాయకులు ఎండి అమీర్,పిడిఎస్యు జిల్లా కార్యదర్శి భూక్య సంతోష్‌లు మాట్లాడుతూ బాలికలకు ప్రత్యేక ప్రభుత్వ హైస్కూల్ ఏర్పాటు చేయకపోతే ఉద్యమాన్ని దశలవారీగా ఉధతం చేస్తామని తెలిపారు. అనంతరం హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకూబ్, గట్టు శ్రీమన్నారాయణ,యు లింగయ్య, ఎండి షరీఫ్‌లతోపాటు విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల కూలీ రేట్లు పెంపు

కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందించాలి

నవతెలంగాణ-గార్ల

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ద్విచక్ర వాహనాలు అందిస్తామని ప్రకటించిన నేపథ్యంలో కార్మికుల కు ద్విచక్ర వాహనాలు అందించే ప్రక్రియ ను వేగవంతం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా శనివారం వర్తక సంఘంలో మేస్త్రిలు, కూలీలతో చర్చలు జరిపి కూలీ ధరలు పెంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించిన నిధులను దారి మళ్ళించకుండ వారి సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల సంక్షేమ పథకాల నగదును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పించన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పెంచిన భవన నిర్మాణ కార్మికుల ధరలు సుతారి మేస్త్రి లకు రోజు వారిగా 750 రూపాయలు,కూలీ లకు 550 రూపాయలు కూలీ పెంచినట్లు తెలిపారు.రెండు సంవత్సరాల పాటు పెంచిన సుతారి కూలీ ధరలు అమలులో ఉంటాయని భవన నిర్మాణ యజమానులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేస్త్రిలు జడ శ్రీను, మౌలానా,కత్తి యాదగిరి,వీరయ్య, వెంకన్న, మాధవరావు,పూజారి గోవింద్,కె.ఎల్లయ్య, టి.రవీందర్, కె.నరసింహారావు, సత్యం, జె.లాలు, బి.వెంకన్న, లల్లు, బిక్యాన్, రాజేష్, నాగరాజు ఉన్నారు.

ప్రతీ ఒక్కరూ కంటి పరీక్ష చేసుకోవాలి

నవతెలంగాణ-మరిపెడ

పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమం అని మరిపెడ మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్ పానుగోతు సుజాత వెంకన్న అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మరిపెడ మున్సిపాలిటీ ఐదవ వార్డులో బిఆర్ఎస్ మరిపెడ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ లతీఫ్ తో కలిసి కంటి వెలుగు కార్యక్రమం గురించి ఇంటింటా ప్రచారం చేశారు. రెండో విడత కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారన్నారు. ప్రజలుఎవరూ కంటి సమస్యలతో బాధపడవద్దనే లక్ష్యంతో కంటి పరీక్షలను నిర్వహించి అద్దాలతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని అన్నారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పానుగోతు రామారావు, నునవత్ రమేష్, మహేందర్, వెంకట్ రెడ్డి, ఆశా వర్కర్ కోనేటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసిలో జనవరి, 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐ.డి.ఓ.సి.లో జాతీయ పతాకం ఆవిష్కరణ కొరకు ఏర్పాట్లు చేయాలని, పండాల్స్ టెంట్ వేయించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ గౌరవ వందనం, పరేడ్ నిర్వహణ పోలీస్ శాఖ పర్యవేక్షిస్తుందన్నారు. ప్రసంగం రూపకల్పన ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా పౌరసంబంధాల అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.అవార్డుల ప్రదానోత్సవం పై జిల్లా అధికారులకు సూచనలు జారీ చేస్తూ అధికారులు, సిబ్బంది పేర్లు క్యాడర్ వైస్ ఇవ్వాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు 5 ప్రదర్శనలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారికి, శకటాల ప్రదర్శనకు జిల్లా అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణతంత్ర కార్యక్రమాలను ఆద్యంతం ప్రణాళికబద్ధంగా చేపట్టాలన్నారు. ఆహ్వాన పత్రికల పంపిణీ రెవిన్యూ అధికారులు చేపడతారన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, ట్రైనీ కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డీఓ కొమరయ్య, డిఆర్‌డిఏ పీడీ సన్యాసయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో నాటుకోళ్ల పంపిణీ



నవతెలంగాణ-దంతాలపల్లి

మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలవికాస సాంఘిక సేవ సంస్థ కార్యాలయంలో 200 నాటు కోళ్లను శనివారం సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని మహిళలు తమకుటుంబాలను పోషించడానికి, ఆర్థికచైతన్య పరచడానికి,ఈచిన్న వ్యాపారంలు, కుటీర పరిశ్రమలు ఎంతగానో తోడ్పాడుతాయన్నారు. బాలవికాస వ్యవస్తపాకులు బాల థెరిస్సా జింగ్రాస్ అధ్వర్యంలో మహిళాభివృద్ధి, జలవక్షం, పర్యా వరణం, విద్యావికాసం, రైతువికాసం వృద్ధులు, వితంతువులు, వికాసపిల్లల తదితర కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏంసి శోబారాణి, స్వర్ణలత, ఏకలక్ష్మి, స్వరూప రాణి, సావిత్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అంగన్వాడీ కేంద్రాల సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జలగం సునీత కోరారు. శనివారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. సూపర్వైజర్ జలగం సునీతతో కలిసి సర్పంచ్ నరెడ్ల శ్రీపాల్ రెడ్డి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ పోషకాహారం లోపంతో బాధపడే చిన్నారులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.భావిపౌరులుగా ఎదగాల్సినపిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. వయస్సుకు తగిన బరువు, ఎత్తుఉండేలా పోషకాహారాన్ని అందజేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, అంగన్వాడీ టీచర్ సురేఖ,బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలలో ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

నవతెలంగాణ-ములుగు

జాక్టో ఉపాధ్యాయ పక్షాల దీర్ఘకాలిక పోరాటాల ఫలితంగా, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు ,పదోన్నతుల నిర్వహణ దిశగా అడుగులు వేయడం ఆహ్వానించదగ్గ విషయం అని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఏటూరునాగారం మండల అధ్యక్షులు మంచర్ల టవివీరభద్రం అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ సాధారణంగా బదిలీలు,పదోన్నతుల నిర్వహణ అనేది ఉపాధ్యాయులచే పని చేయించుకునే ప్రభుత్వ బాధ్యత అని,పదోన్నతి పొందడం ఉపాధ్యాయుల హక్కు అని అన్నారు. అలాంటి బదిలీలు ఉపాధ్యాయులకు, విద్యారంగానికి మేలు చేకూర్చే విధంగా ఉండాలి అని అన్నారు.జిఓ 317 వలన హక్కుగా ఉన్న స్థానికతను కోల్పోయి ఉన్న ఊరికి, కన్నవారికి ఊరంగా పని చేస్తున్న ఉపాధ్యాయులను ప్రస్తుత బదిలీలలో వారి సొంత జిల్లాలకు బదిలీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజలైన 3 డిఏ బకాయిలను దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న మెడికల్,జిపియఫ్, సరెండర్, తదితర సప్లిమెంటరీ బిల్లులను పీఆర్సీ బకాయిలను త్వరితగతిన చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని, కావునా త్వరితగతిన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా సెలక్షన్ ట్రయల్స్

జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి పివిఆర్ చారి

నవతెలంగాణ-ములుగు

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను 12-18 మధ్య వయసు గల ఆసక్తిగల క్రీడాకారులకు సాయి ట్రైనింగ్ సెంటర్ జీఎంసి,బాలయోగి స్టేడియంలో, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం (ఎల్బీనగర్)లలో జనవరి 31, ఫిబ్రవరి 1న సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పివిఆర్ చారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్చరీ, బాలికలకు మాత్రమే, అథ్లెటిక్స్ బాలికలు, బాలురు (నాన్ రెసిడెన్షియల్ మాత్రమే) హాకీ బాలికలు ,బాలురు, (రెసిడెన్షియల్) కబడ్డీ బాలురు (రెసిడెన్షియల్ అండ్ నాన్ రెసిడెన్షియల్) జిమ్నాస్టిక్స్ బాలికలు, బాలురు (నాన్ రెసిడెన్షియల్ మాత్రమే) అర్హులన్నారు. అర్హత గల బాలబాలికలు ఈనెల 31, ఫిబ్రవరి 1న నిర్వహించే ఎంపిక శిబిరాలకు హాజరుకావాలని ఆయన సూచించారు.పూర్తి వివరాలకు 8919274960, 7330326241 సంప్రదించాలని అనుకోరారు.

లయన్స్ నీడనిచ్చే గొడుగులు పంపిణీ



నవతెలంగాణ-ములుగు

ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిఈటీ కోఆర్డినేటర్ ఎస్ సుధాకర్ రెడ్డి సహకారంతో ములుగులో కంకులు అమ్ముకునే వారికి బండారుపల్లి రోడ్ వద్ద ఒక్కరికి, బస్సు స్టాండ్ వద్ద ఒక్కరికి నీడనిచ్చే రెండు పెద్ద గొడుగులను శనివారం పంపిణీ చేశారు. అవసరార్థులను ఆదుకోవడం లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశమని 320 మల్టిపుల్ జిఎంటి కోఆర్డినేటర్ దీపక్ భట్టాచార్జి అన్నారు. 320ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, 320 బి డిస్ట్రిక్ట్ గవర్నర్ కిషోర్ అగర్వాల్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ వారు ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విడిజి వెంకట్ రెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ ఎం రవీందర్, 320 బి లయన్స్ సభ్యులు ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చుంచు రమేష్, కోశాధికారి మెరుగు రమేష్, లయన్ ఆడెపు రాజు, మాట్ల బద్రి, వెల్దండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గట్టమ్మ ఎదురు పిల్ల పండగ ఆహ్వాన పత్రికలు విడుదల



నవతెలంగాణ-ములుగు

ఆదివాసి నాయక పోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్తసురేందర్ ఆధ్వర్యంలో గట్టమ్మ ఎదురుపిల్ల పండగ పత్రికలు ఆర్డిఓ రమాదేవి, తాహసిల్దార్ సత్యానారాయణ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ ఆదివాసి నాయకపోడ్ గట్టమ్మ పూజారుల ఆధ్వర్యంలో ఆసియ ఖండంలోనే అతిపెద్ద మహా జాతర అయినా శ్రీ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరను పురస్కరించుకొని ఆదివాసి నాయకపోడ్ ల ఆరాధ్య దైవమైన గట్టమ్మ ఎదురు పిల్ల పండగ ఈనెల 25 న బుధవారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆదివాసీ నాయక పోడు సాంస్కృతి ,సంప్రదాయముల ఆదివాసీ నాయకపోడ్ కుల దైవం ప్ర లక్ష్మీ దేవర్లతో అంగరంగ వైభవంగా నత్యాలతో గట్టమ్మ ఎదురు పిల్ల పండగ నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ములుగు సర్పంచ్‌కి, సిఐ రంజిత్ కుమార్, ఎస్సై ఓంకార్ యాదవ్, లక్ష్మారెడ్డికు ఎదురు పిల్ల పండగ ఆహ్వాన పత్రికలు అందించారు. ఆదివాసీ నాయకపోడ్ గట్టమ్మ ఎదురు పిల్ల పండగ ప్రతి సంవత్సరం మినీ మహాజాతర సమయంలో మేడారం పండగ పర్వదినాన వారం రోజుల ముందు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యకమంలో ములుగు గ్రామస్తులు వర్తక వ్యాపారస్తులు రాజకీయ నాయకులు జేఏసీ నాయకులు ములుగు కుల సంఘాల పెద్దమనుషులు అందరూ పాల్గొని గట్టమ ఎదురు పిల్ల పండగ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఘట్టమ ప్రధాన పూజారి కొత్త సదయ్య, రమేష్, చిర్ర మహేష్, చిర్ర మహేందర్, కొత్త రవి, ఆకుల కుమార్, చిర్ర అరుణ్, చిర్రమురళి, చిర్రరాజేందర్, మండపు నరేష్,చిర్ర కృష్ణ పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వెంకటాపూర్

వెంకటాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వేదవ్యాస హైస్కూల్ నందు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి విద్యార్థికి చదువుతోనే జీవితం బంగారు బాట అవుతుందని, ఎంచుకున్న రంగంలో వివిధ స్థాయిలో ఉంచడంలో చదువు కీలకం అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా నిత్య విద్యార్థి అని కొనియాడారు. కలెక్టర్, డాక్టర్, ఇంజనీర్, సైంటిస్ట్, లాయరు, పోలీస్, రాజకీయ నాయకులు ఇలా సమాజాన్ని నడిపించే మరియు దేశాభివృద్ధికి పాటుపడే ప్రతి ఒక్క వ్యక్తిని తయారు చేయడంలో ఉపాధ్యాయుడు కీలకం అని వివరించారు. స్వయం పరిపాల దినోత్సవంలో భాగంగా ఒకరోజు ప్రధానోపాధ్యాయులుగా అశ్విత వ్యవహరించి, మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ బాధ్యత ఎంతో కష్టతరం అయినప్పటికీ ఎంతోమంది విద్యార్థుల జీవితాన్ని బంగారు బాట చేస్తున్నందుకు ఉపాధ్యాయులకు రుణపడి ఉంటామని పేర్కొన్నది. ఈ సందర్భంగా ఒకరోజు ఎంఈఓగా సందీప్, కరస్పాండెంట్ గా దివ్య, మరియు ఉపాధ్యాయులుగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తమ బాధ్యతలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భాష బోయిన జగదీశ్వర్, డైరెక్టర్లు చింతి రెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, పసునూటి రాజయ్య, దగ్గు ప్రభాకర్ రావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

శనివారం సహృదయ అనాథ వద్ధాశ్రమంలో కర్రే నారాయణ నాలుగవ సంవత్సర పుణ్యాస్మోదన కార్యక్రమం నిర్వహించారు. భగవాన్ బుద్ధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ , ఆశయ సాధనలో భాగంగా కర్రే నారాయణ జీవించిన కాలంలో బౌద్ధ నిర్మాణంలో, ఆయన వంతు కషిచేసి నాలుగు సంవత్సరాల క్రితం పరమపదించారు .ఆయన ఆశయ సాధనను కొనసాగించుటలో భాగంగా, వద్ధాశ్రమంలో బౌద్ధ సాంప్రదాయ ప్రకారం సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమం అనంతరం ఆశ్రమంలో ఉన్న వద్ధులందరికీ, భోజనం ఏర్పాటు చేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, బీఎస్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణస్వామి, బీఎస్ఐ జనరల్ సెక్రెటరీ తరాల సందీప్, బీఎస్ఐ ఉపాధ్యక్షులు డాక్టర్ కొంగర జగన్, రమాబాయి, ఉమెన్స్ ఫెడరే షన్ అధ్యక్షురాలు తరాల రాజమణి, బీఎస్ఐ ఉపాధ్యక్షులు తులసినారాయణ, ఏపీవైఎస్ రాష్ట్ర కార్యదర్శి సింగారపు రవి ప్రసాద్ , గోపాల్ పూర్ ఎంపీటీసీ రాజేశ్వరరావు, ఉట్కూరి కార్తీక్ , జె.వెంకట స్వామి, కే రవీందర్ , కుమారస్వామి, జట్టి సుప్రవీణ్, జట్టి విక్రమ్, బి.లక్ష్మణ్,గోపాల్ పూర్ సొసైటీ డైరెక్టర్లు జి శ్యాంసుందర్, రవి కుమార్, పి.కృష్ణారావు, మొగిలి, కృష్ణమూర్తి, రాములు, రఘు, సమ్మయ్య, సిహెచ్ .శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లిస్తే వడ్డీ ఖాతాదారులకే



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించిన క్రమంలోబ్యాంకుకు చెల్లించిన వడ్డీని తిరిగి ఖాతాదారులకే చెల్లి స్తామని ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ ప్రేమ్ కుమార్, నెక్కొండ ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ నీలం రాజు అన్నారు. మండలంలోని కస్నా తండా సర్పంచ్ బానోతు రవి నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో శనివారం గ్రామస్థాయి మహిళా సంఘ సభ్యులకు, ఖాతాదారులకు బ్యాంక్‌రుణాలు, బ్యాంక్‌సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల నుంచి పావలా వడ్డీకి తీసుకున్న ఎస్‌హెచ్‌జి గ్రూప్‌సభ్యులు, పంట రుణాలకు రైతులు తీసుకున్నవి ఖాతాదారులు సకాలంలో వాయిదాలను చెల్లిస్తే వారు కట్టిన వడ్డీని వారి ఖాతాలకే మళ్లిస్తామన్నారు.అలాగేబ్యాంకులో జీవిత బీమా ఇన్సూరెన్స్ ఇతర సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివోఏ అధ్యక్షురాలు అనసూర్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు క్రీడలో క్రమశిక్షణ సమయపాలన పాటిస్తూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని హెచ్‌ఎం కే ఫ్లోరెన్స్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 97- 98 బ్యాచ్ నిర్వహించే క్రీడలకు సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ విజయేందర్ రెడ్డి, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభించారు. అనంతరం హెచ్‌ఎం ఫ్లోరెన్స్ మాట్లాడుతూ, క్రీడలు స్నేహభావాన్ని రూపొందించడానికి దోహదపడతాయని క్రీడల వల్ల పోటీతత్వం పెరుగుతుందని తద్వారా అన్ని రంగాలలో అభివద్ధి సాధించవచ్చున్నారు. ఇండోర్, అవుట్ డోర్ క్రీడలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణతో క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపొందిన క్రీడాకారులకు పూర్వ విద్యార్థులు అందించే రూ.10వేల విలువైన 250 బహుమతులను గెలుపొందాలని సూచించారు.

రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో పోటీలు



నవతెలంగాణ-కాజీపేట

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలు, కల్చరల్ కాంటెస్టులో భాగంగా శనివారం రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ లో కల్చరల్ పోటీలు కూచిపూడి, భరతనాట్యం, ఫోక్ డ్యాన్స్, ప్రేరణి నత్యం, పాటల పోటీలు నిర్వహించడం జరుగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట రైల్వే సబ్ డివిజనల్ ఆసుపత్రి సీనియర్ ఎమ్మెస్ నిరంజన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రైల్వే స్టేడియం నందు నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఏడిఎస్టి అదే విధంగా నేడు ఉదయం క్రికెట్ క్రీడల పోటీలను హేమంత్ కుమార్, గురుమూర్తి లు బుల్లెట్స్ 11 టీమ్, రైల్వే ఇనిస్టిట్యూట్ టీమ్ల మధ్య టాస్ వేసి క్రికెట్ క్రీడను ప్రారంభించారు. మధ్యాహ్నం క్రికెట్ క్రీడలను ఆలిండియా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజనల్ అధ్యక్షుడు వీరన్న, లోకో రన్నింగ్ బ్రాంచ్ అధ్యక్షుడు నారాయణ, కూను నాయక్ లు హాజరై టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు,సభ్యులు ధరావత్ రఘు,ప్రవీణ్,ప్రశాంత్, మాధవరావు,రవి కిరణ్, ఇంద అనీల్, మహేష్,సాయి రాజ్,ప్రవీణ్,సురేష్ కుమార్, ప్రభాకర్, చింతా తిరుపతి, నాగరాజు, తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జాక్ చైర్మన్ కోండ్ర నర్సింగారావు, దేవాదాసు, క్రికెట్ ఎంపాయిర్స్ సదానందం, కుమార్, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎంపీడీఓ

నవతెలంగాణ-శాయంపేట

యువకులు చదువుతోపాటు క్రీడలలో పాల్గొనాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గాజుల మొగిలి ఆధ్వర్యంలో శనివారం వాలీబాల్ టోర్నమెంట్ లను ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొని ప్రారంభించారు. యువకులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. వాలీబాల్ క్రీడలలో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి క్రీడలలో పాల్గొనవచ్చని తెలిపారు. గత 6 ఏళ్లుగా వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తు క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులు మొగిలిని ఎంపీడీవో అభినందించారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ

పంట పొలాల్లోకి చేరుతున్న తాగునీరు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి కొత్తగట్టు సింగారం వెళ్లే దారిలో కల్వర్టు సమీపంలో మిషన్ భగీరథ పైపులైను లీకేజీ ఏర్పడి త్రాగునీరు వధాగా పోతుంది. నీరు రోడ్డుపై, పక్కనే ఉన్న పంట పొలాల్లోకి ప్రవహిస్తున్నాయి. త్రాగునీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పైపులైను వేసిన ప్పటినుండి ఆ ప్రాంతంలో తరచు లీకేజీలు ఏర్పడి త్రాగునీరు వధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైను మరమ్మతు చేపట్టి త్రాగునీరు వధా కాకుండా చూడాలని కోరుతున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

డివిజన్ కేంద్రంలో తాగునీటి సమస్య పరిష్కారా నికి సత్వర చర్యలు తీసుకుంటు న్నట్లు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. 66వ డివిజన్ కేంద్రం ఎర్రగట్టుపల్లె, రాంనగర్ వాసులకు త్రాగునీటి సమస్య ఏర్పడడంతో కాలనీవాసులు శ్రీధర్ దృష్టికి తీసకెళ్లడంతో తక్షణమే స్పందించిన శ్రీధర్ స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశానుసారం చొరవతో గేట్ వాల్వ్ ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించారు. తాగునీటి సమస్యను క్షేత్ర స్థాయిలో సందర్శించి సమస్య పరిష్కారానికి సహకరించిన డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌తోపాటు ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆన్‌లైన్ దిశగా కేయూ పరీక్షల విభాగం : వీసీ రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

కేయూ పరీక్షల విభాగం ఆన్‌లైన్ దిశగా మరో ముందడుగుకు శ్రీకారం చుట్టిందని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య టి.రమేష్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థుల సౌకర్యార్థం రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌ను ఆయన తన కార్యాలయంలో ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఆన్‌లైన్‌లో తీసుకొచ్చిన సేవలకు అదనంగా మరొకసేవను పరిశోధక విద్యార్థుల సౌకర్యార్థం 'ఆన్‌లైన్ పోర్టల్' అందుబాటులోనికి తీసుకోని రావడం సంతోషంగా ఉందన్నారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వార పరిశోధక విద్యార్థులు పరిక్షల విభాగానికి తన పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథాన్ని నేరుగా సమర్పించకుండా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా పంపవచ్చన్నారు. సంబంధిత విభాగ పార్యప్రణాళిక అధ్యక్షులు పానల్‌ను కూడా ఆన్‌లైన్‌లో పంపవచ్చన్నారు. సంబందిత పరిక్షల విభాగ అధికారి పానల్ అప్రూవల్‌ను ఆన్లైన్ లో తీసుకోవచన్నారు. సిద్ధాంత గ్రంధాన్ని కుడా ఆన్‌లైన్‌లో ఎక్స్‌పర్ట్స్‌కు పంపే వీలుకూడా ఉంటుందన్నారు. సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించిన అనంతరం పరిశోధక విద్యార్థి సర్టిఫికేట్‌ను కూడా ఆన్‌లైన్‌లో డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు. గ్రంథచౌర్యం కూడా ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన రుసుము కూడా ఆన్‌లైన్‌లో చెల్లించ వలసి ఉంటుందన్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌ను విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) ఐటీ విభాగ విద్యార్థులు ఎస్.నిథిన్, ఎస్.సంజయ్, వి.ప్రశాంత్‌రెడ్డి,జి.విక్రాంత్, తమ ప్రాజెక్ట్‌లో భాగంగా పూర్తి చేసినట్టు తెలిపారు.

వీరికి మెంటార్‌లుగా సీఎస్ఈ, ఐటీ అధ్యాపకులు ఎం.వాణి, డి.భాగ్యలక్ష్మీ, సలోనిఫాతిమ, పరిక్షల విభాగ ఉద్యోగి ప్రతాప్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్, పరిక్షల విభాగ నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య మహమ్మద్ ముస్తఫా, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం పాల్గొనగావిద్యార్థులను మెంటర్‌లను వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అబినందించారు.

ఆయిల్‌ఫామ్ సాగుకు ఎంపీపీ శ్రీకారం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి శాయంపేట మండలంలో మొట్టమొదటిసారిగా పామాయిల్ సాగు చేపట్టాడు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో పది ఎకరాల్లో పామాయిల్ సాగుకు శ్రీకారం చుట్టాడు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తనకున్న పది ఎకరాల్లో 570 పామ్ ఆయిల్ మొక్కలను శనివారం కూలీలతో నాటించాడు. పామాయిల్ సాగు వలన అధిక లాభాలు గడించవచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఇటీవల ఖమ్మం జిల్లా అశ్వరావుపేట మండలం దమ్ము గూడెం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పామాయిల్ తోటలను సొంత ఖర్చులతో రైతులను బస్సులలో తీసుకెళ్లి అవగాహన కల్పించారు. పంట సాగు, పెట్టాల్సిన పంట పెట్టుబడి, పంట దిగుబడులపై అక్కడి రైతులతో మాట్లాడించారు. దీనిపై స్పందించిన ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తనకున్న పది ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేపట్టాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో జిల్లా అగ్రికల్చర్ అధికారి కి సబ్సిడీలో అందజేస్తున్న పామాయిల్ మొక్కలపై డిడి చెల్లించడంతో, నర్సరీ నుండి అధికారులు మొక్కలను అందజేశారు. 570 మొక్కలను కూలీలతో నాటించారు. రైతుల శ్రేయస్సును ఆలోచించి పామ్ ఆయిల్ సాగు చేపట్టి, రైతులు అధిక లాభాలు పొందాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేపట్టిన పామాయిల్ క్షేత్ర ప్రదర్శనకు అద్భుత ఫలితాన్నిస్తూ మొట్టమొదటిసారిగా శాయంపేట మండలంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పామాయిల్ మొక్కల పెంపకం చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీపీ బాటలో మరి కొంతమంది రైతులు పామాయిల్ సాగు చేపట్టడానికి ముందుకు శుభ పరిణామమనీ రైతులు తెలపడం గమనార్హం.



వరికి ఆదిలోనే మొగి దెబ్బ

నవతెలంగాణ-మల్హర్‌రావు

వరి రైతుకు కష్టకాల మొచ్చింది.రెండేళ్లుగా ఆశించిన దిగుబడి లేక చతికిల పడ్డ రైతులు ఈ యాసంగిలోనైన మంచి దిగుబడి తీయాలని ఆశించారు.కానీ మొగి పురుగురూపంలో కోలుకోలేని దెబ్బ తగిలింది.ఖరీదైన రసాయన మందులు పిచికారీ చేసినా వ్యాప్తి తగ్గడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సూచనలు ఇస్తున్న ఫలితం లేకుండా పోయింది.కొందరు రైతులు గత్యంతరం లేక పైరును చెడగొట్టి మళ్ళీ నాట్లు వేస్తున్నారంటే పురుగుఉధృతి ఏవిధంగాఉందో తెలుస్తోంది. ఈసారి 6720ఎకరాల్లో వరిసాగులోకి వస్తుందని అధికారుల అంచనా. ఇప్పటికి 4567 ఎకరాల్లోనాట్లు వేయగా ఈనెల 30లోపు మండల వ్యాప్తంగా పూర్తి కానున్నాయి.

నాటు వేసిన వారం నుంచే...

నాటు వేసిన వారం నుంచే మొగి పురుగు వ్యాప్తి చెందుతోంది.గతంలో వరి పొట్ట దశలో ఉన్నప్పుడు ఆశించేది.రసాయన ఎరువులు వాడితే ఉదతి తగ్గేది.పంట కాల పరిమితి 120-140 రోజుల వరకు ఉంటుంది.ఆదిలోనే ఇంత ప్రభావం ఉంటే పంట చేతికొచ్చే వరకు ఎంత ఖర్చు అవుతుందోని రైతులు మదనపడుతున్నారు.

పంట మార్పిడి...వాతావరణ మార్పులు..

రైతులు ఒకేరకమైన వరి పంటను ఏళ్లుగా సాగు చేస్తున్నారు.పంట మార్పిడి లేక పరిస్థితులు వస్తున్నాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.అలాగే ఈసారి వాతావరణ పరిస్థితులు కూడా పురుగు ఉధతికి కారణమని అధికారులు అంచనా వేస్తున్నారు.ఉదయం పొగ మంచు, మధ్యాహ్నం ఎండ, రాత్రి చల్లని గాలులు వింత వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.అలాగే పొలాల్లో జింకు లోపం తీవ్రంగా ఉండటంతో ఎదుగుదల లోపించిందని చెబుతున్నారు.

నివారణ చర్యలు....

నారుమడి నుంచే పరిరక్షణ చర్యలు చేపట్టాలి.దుక్కిలో విచ్చలవిడిగా ఎరువులు వేయకుండా సేంద్రియ పరిస్థితిలో సాగు చేస్తే మేలు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం మొగి పురుగు ఉధతి ఎక్కువగా ఉన్నందున ఎకరం పొలంలో 10 కిలోల కార్బోప్యూరిడాన్ 3జీ గుళికలు లేదా, 8కిలోల కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు పొలంలో ఇసుకతో కలిపి చల్లాలి.పురుగు ఉధతి తగ్గకుంటే వ్యవసాయ అధికారుల సూచన మేరకు రసాయన మందులు వాడాలి.అలాగే జింక్ లోపం నివారణకు జింక్ సల్ఫేట్ ను పిచికారీ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

ఎకరం వరి సాగుకు పెట్టుబడి (రూ.లలో).....

విత్తనం బస్తా రూ.950
నారుమడి చదును రూ.1,000
నాటుకు, దున్నుడు రూ.6,000
నాటుకు కూలీలు రూ.4,500
నాటుకు ఎరువులు రూ.2,000
గడ్డి మందు రూ.850
రసాయన మందులు రూ.7,000
మొత్తం ఖర్చు రూ. 22,300

రేపు కేయూలో భౌతిక శాస్త్ర విభాగ అధిపతుల కాన్ఫరెన్స్

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు కేయూ పరిధిలోని అన్ని కళాశాలల భౌతికశాస్త్ర విభాగ అధిపతులతో భౌతిక శాస్త్ర విభాగ డిపార్టుమెంటల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు కేయూ రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిగ్రీ, పీజీకి సంబంధించిన సిలబస్, క్వశ్చన్ పేపర్ విధానం, పరిక్షలవిధానం, ప్రయోగ తరగతుల నిర్వహణ విధానం, ఇతర అకాడమిక్ అంశాలు చర్చించనునట్టు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ విశ్వవిద్యాలయ పరిధిలో అన్ని కళాశాల భౌతికశాస్త్ర విభాగ అధిపతులు హాజ రు కావాలని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్‌లకు ఉత్తర్వులు జారీ చేసినట్లు రిజిస్ట్రార్ తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి సహాయం

నవతెలంగాణ-కాటారం

మండలకేంద్రంలో మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి కుటుంబానికి తనవంతు సహాయంగా జయశంకర్ జిల్లా జనసేన పార్టీ నాయకుడు జేరిబోతుల సనత్ కుమార్ ఆధ్వర్యంలో కటారం మండల జనసేన పార్టీ నాయకుడు జనగామ పవన్ శనివారం అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి కుమారుడు శేషజ్వాల రాజేష్ కు తనవంతు సహాయంగా 25 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజేష్ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయాడు. ఆటో నడుపుకుంటూ తన తమ్ముణ్ని చదివించుకుంటూ, తండ్రిని పోషించుకుంటున్నాడని అన్నారు. ఎవరైనా దాతలు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు

జీపీ రికార్డులు పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని సూ రారం గ్రామపంచాయతీ రికార్డుల ను ఎంపీడీవో ఎం.శంకర్‌నాయక్ శనివారం పరిశీలించారు. అనంత రం పల్లె ప్రకృతి వనం నర్సరీ పరిశీ లించారు. మొక్కలను ఎప్పటికప్పుడు పరిశీలించి జాగ్రత్త గా చూసు కోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట గ్రామ సర్పంచి నాగుల లక్ష్మారెడ్డిగ్రామ కార్యదర్శి అంజలి కరోబా రాజమౌళి ఉన్నారు.

పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఐదుగురి బైండోవర్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోనిపలు గ్రామాలలోపిడిఎస్ బియ్యాన్ని సేకరించిమహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నఅయిదుగురు వ్యక్తులపైకేసు నమోదు చేసితాసిల్దార్ శంకర్ ముందుశనివారం బైండ్ వార్ చేసినట్టుశనివారం చేసినట్టుఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

మృతుల కుటుంబాలకు జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-చిట్యాల

మృతుల కుటుంబాలను పరామర్శించిన జడ్పిటిసి జెడ్పిటిసి సాగర్ శనివారం మండలంలోని జడల్ పేట గ్రామంలో మరణించిన బొమ్మనపల్లి కష్టారెడ్డి , భీష్మ నగర్ లో తీగల నరసమ్మ భౌతిక దేహానికి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మరణించిన పోలం సదయ్య కుటుంబాన్ని పరా మర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరారు వారి వెంట పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

బిసి కులాలు ఏకం కావాలి



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ స్థాయిలో ఫిబ్రవరి 7,8వ తేదీల్లో పార్లమెంటు ముట్టడికి బీసీ జాతీయ అధ్యక్షులు ఆర్ కష్ణ పిలుపుమేరకు అన్ని బీసీ కులాలను ఏకం కావాలని బిసి సంఘము నాయకులు విజగిరి సమ్మయ్య, అక్కల బాపు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. త్వరలో జరగబోయే జనగణలో బీసీ జనగా కులగణం చేయాలని ఇదే విషయంపై కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు 56 శాతం ఉన్న బీసీలకు ఫెడరేషన్ రుణాలు ఇంతవరకు మంజూరు చేయాలని అలాగే బీసీ ఫెడరేషన్ కు రుణాలు వచ్చే విధంగా చూడాలని అలాగే గొల్ల కురుమలకు కొంతమందికి మాత్రమే గొర్లు పంపించేశారు దానితో పాటు మిగిలిన వారికి కూడా గొర్లు పంపిణీ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. దళిత బంధు మాదిరి గానే బీసీలకు కూడా బీసీ బందు ఏర్పాటు చేసి రాష్ట్రంలో అర్హులైన బీసీలకు బీసీ బంద్ తక్షణమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో కొయ్యూరులో ఏర్పాటు చేయబోయే జ్యోతి బాపు రావు పూలే విగ్రహాన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అదేవిధంగా ఏర్పాటుకు అందరూ సహకరించాలని అన్ని కుల సంఘాలు కలిసి రావాలని అన్ని కులాల వారిగా సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వివిధ కుల సంఘాల నాయకులు ఓదెల బ్రహ్మాచారి, పావురాల ఓదెలు, పావిరాల వెంకటేష్, మెట్టు రాములు, చల్ల కుమార్ పాల్గొన్నారు.

చెప్పుల స్టాండ్, పార్కింగ్‌కు రుసుముల వసూళ్లకు సిద్ధం

అడ్డదారిలో టెండర్లు పిలిచేందుకు సిద్ధమైన భద్రకాళి అధికారులు..

భక్తుల నుండి తీవ్ర నిరసనతో తాత్కాలికంగా వాయిదా

నవతెలంగాణ-మట్టెవాడ

భద్రాచాలి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల నుండి చెప్పులు ,వాహనాల పార్కింగ్‌కు వసూళ్లు చేసేందుకు భద్రకాళి ఆలయం అధికారులు సర్వం సిద్ధం చేసుకున్నారు. దేవస్థానాన్ని వ్యాపార కేంద్రంగా మార్చే విధంగా ప్రణాళికలు రచించి ఆలయానికి విచ్చేసే సందర్శకులు వదిలే చెప్పుల స్టాండు వాహనాల పార్కింగుకు అడ్డదారిలో టెండర్లు పిలిచేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఇది ఆనోట ఈనోట భక్తులకు తెలియడంతో భక్తుల నుండి తీవ్ర నిరసన వెల్లువెత్తింది. గత మూడేళ్లుగా ఆలయంలో ఉచిత చెప్పుల స్టాండ్‌తో పాటు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని భక్తులకు కలిగిస్తున్నారు. ఉన్నట్టుండి ఆ సౌకర్యాన్ని తీసివేసి వాహన పార్కింగ్, చెప్పుల స్టాండ్లకు అక్రమంగా టెండర్లు పిలిచేందుకు ఆలయ అధికారులు ప్రయత్నించారు. గతంలో కూడా ఇలాగే టెండర్లు పిలిచే పనిలో ప్రభుత్వ అధికారులు పడడంతో భక్తుల నుండి తీవ్ర నిరసన వెల్లి వెత్తింది అప్పుడు ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. మరల శనివారం అదే ప్రయత్నం చేస్తూ టెండర్లకు ఉపక్రమించడంతో మళ్లీ భక్తుల నుండి తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. దీంతో మరోసారి టెండర్లను వాయిదా వేస్తున్నట్లు ఆలయ అధికారులు శనివారం ప్రకటనలో తెలియజేశారు. భద్రకాళి ఆలయంలో ఇప్పటికే లడ్డు ప్రసాదం, పులిహోర, చక్కెరపొంగలి, ప్రత్యేక దర్శనానికి సంబంధించి అన్ని సేవలపై డబ్బులను రెట్టింపుగా పెంచారని, కేవలం ఉచితంగా ఉన్న వాహనాలు నిలిపే స్థలంతో పాటు ఉచిత చెప్పుల స్టాండ్‌సౌకర్యాన్ని కూడా దూరం చేయాలనీ అధికారులు చూస్తుండడంపై భక్తుల తో పాటు ప్రజలు మండిపడుతున్నారు.

దళిత,గిరిజన ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 22న నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం 16వ డివిజన్ ధర్మారంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ ధూపాకి సంతోష్ ఆధ్వర్యంలో దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, కొండేటి కొమురరెడ్డి, గీసుగొండ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దళిత గిరిజనులకు ఇచ్చిన హక్కులను కాలరాస్తూ వారిపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాల నివారణకు అందరూ ఏకమై పోరాడాలని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు బిక్షపతి, కరుణాకర్, రమేష్, 15వ డివిజన్ అధ్యక్షుడు వెలగొండ ప్రవీణ్, సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ నాయకులు గుండేటి రాజు, రాజు, సుధాకర్, వెంకన్న, క్లేమెంట్, భరత్, రాజేష్, జన్ను రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని రోళ్లకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లూనావత్ బిలూ నాయక్ తండ్రి సోమ్లా నాయక్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా శనివారం ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం బీలునాయక్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం సోమ్లానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, నాయకులు వల్లందాస్ వెంకటేశ్వర్లు, బూర శ్యామ్, జంగిల్ యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అత్త తిట్టిందని కోడలు దాడి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో శనివారం అత్త తిట్టిందని కోడలు ప్రతిదాడికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాల ప్రకారం అత్త దుర్గం మండక్క (70) కోడలు స్వప్న అత్త తిట్టిందని నాటుకొడవలితో దాడి చేయడంతో పరిస్థితి విషమించింది దీంతో మహదేవపూర్ ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

భారతీయుల జీవన కావ్యం రామాయణం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అన్నారం గ్రామంలో చిరుతల రామాయణంశుక్రవారం రాత్రి ప్రారంభోత్సవం జరిగింది.రామాయణం,మహాభారత గ్రంధాలు భారతీయ సంస్కతిలో విడదీయలేని అనుబంధాన్ని కలిగిఉన్నాయని వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు.గ్రామీణుల జీవన కావ్యం రామాయణం అని,రామ నామ స్మరణ ఎంతో మధురమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం పీఏసీఎస్ చైర్మెన్ చల్ల నారాయణ రెడ్డి,సర్పంచ్ వెన్నపురెడ్డి రమాదేవి, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, పెద్దలు,ధార్మికపరులు,భక్తులు పాల్గొన్నారు.

'ఛలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

టీజేఎస్ జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్



నవతెలంగాణ-భూపాలపల్లి

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాతాల రాజు భవనంలో చలో ఢిల్లీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లునిధులు నియామకాలు కోసం కొట్లాడే తెచ్చుకున్న తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఉపాధి అవకాశాలు దక్కకపోగా అందరికీ నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కష్ణాజిల్లాలో దక్కాల్సిన వాటా దక్కకపోగా ఈరాష్ట్ర ప్రభుత్వం కనీసం దాని గురించి పట్టించు కోకపోవడం చాలా దౌర్భాగ్యమైన అన్నారు. ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తర్వాత టిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూదందాలు చేసుకుంటూ అమాయక ప్రజల పైన దాడులు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అసలు బాగోలేదని, రాష్ట్ర అప్పులో మూడు లక్షల 12 వేల కోట్లకు చేరుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకాన్ని కూడా సక్రమంగా అమలు పరచకపోగా కవులు రైతుల కన్నీళ్లు తుడవడంలో నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. రైతులకు రుణమాఫీ జరగలేదని, పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడం లేదని ఇలా అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

అందుకే కష్ణా జిల్లాల్లో మన వాటా కొరకై తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం సార్ నాయకత్వంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది జనవరి 30,31 తేదీలలో ఢిల్లీలోని కష్ణా జలాల వాటా సాధనకై దీక్షతోపాటు సెమినార్ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున రాజకీయపార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరే ణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కమెర గట్టన్న, కార్మిక సంఘాల నాయకులు రాలబండ బాబు, నీరంటే శ్రీధర్, దాసరి జనార్దన్, రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు..

రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన శ్రీనాథ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

రోడ్డు ప్రమాదంలో బాదితుడు శ్రీనాథ్ కాలును కోల్పోయిన ఘటన శనివారం మడిపల్లి, దేవన్నపేట పెట్రోల్ పంపు సమీపంలోని బందంబాయి వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎలుకుర్తికి చెందిన శ్రీనాథ్ హసన్‌పర్తి మండలం మడిపల్లిలో తాటి కల్లు తాగి తన ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా మడిపల్లి-దేవన్నపేట గ్రామాల మధ్యలో నూతనంగా నిర్మించిన కల్వర్టుకు వేగంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో శ్రీనాథ్ ఎడమ కాలు పూర్తిగా వేరు పడి తీవ్ర రక్త స్రావం కావడంతో స్థానికులు 108 వాహనంలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.



మరిపెడలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేయాలి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి మంజూరి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి కేంద్రంగా ఉన్న మరిపెడను రెవెన్యూ కేంద్రంగా మార్చి, కోర్టు, పోలీస్ డివిజన్ కేంద్రాన్ని,డిగ్రీ కళాశాలకు సొంత భవనాన్ని, నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను, డోర్నకల్ రైల్వే జంక్షన్ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నూతన మండలాలలో మౌలిక వసతులను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి చెందిన మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి పైప్రత్యేక దృష్టి పెట్టకపోవడం విచారకరమని ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ధవహించి నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు లేనిచో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ ,సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్‌లు పాల్గొన్నారు.

వెంకటాపురం సర్పంచ్ లింగన్న గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ ఆర్ఎంపీగా సేవలందించి సర్పంచ్ గా ఎన్నికై ఆదర్శ గ్రామంగా జాతీయస్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని ఆర్ఎంపీ యూనియన్ డివిజన్ అధ్యక్షులు షేక్ అంకూస్ అన్నారు. శనివారం ఆర్ఎంపి సంఘం ఆధ్వర్యంలో శీలం లింగన్న గౌడ్ ను స్థానిక సీఐ సత్యనారాయణ, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ సుంకరనేని డాక్టర్ నాగమణిలతో కలసి శాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీగా గ్రామస్తులకు వైద్య సేవలు అందించారని, సర్పంచ్ గా ఎన్నికై ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అందించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ యూనియన్ మండల అధ్యక్షుడు గుడిశాల నవీన్,జిల్లా కార్యదర్శి సత్యం, ప్రధాన కార్యదర్శి కళాధర్, జగదీష్, కమలాకర్ రెడ్డి, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కనకయ్య పరామర్శలు

నవతెలంగాణ-బయ్యారం



మండలంలో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య శనివారం విస్తృతంగా పర్యటించి పలువురు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన కారం శ్రీకాంత్ సతీమణి సుధారాణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రంలోని ఎస్.సీ కాలనీకి చెందిన నేలమర్రి శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు మాడె రామకృష్ణ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మండల బీ.ఆర్.ఎస్ నాయకులు రెంటాల బుచ్చి రెడ్డి, వస్సం రామారావు నివాసంలో మండల నాయకులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పోలెబోయిన వెంకటేశ్వర్లు, వట్టం స్వరూపా, సారయ్య, గుంజా వీరాస్వామి, సంకు సతిరెడ్డి, నందగిరి భద్రయ్య పెద్దినేని వెంకటేశ్వరరావు, బొమ్మగాని శ్రీను, బొబ్బిలి కిరణ్, ఏపే శ్రీరాములు, మండ నాగరాజు, దనసరి భద్రం, పసుపులేటి సతీష్, లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపేందర్ నియామకం ఏకగ్రీవం

నవతెలంగాణ-కురవి

తెలంగాణ యాదవ మహాసభ కురవి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎల్లావుల ఉపేందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కురవి మం డలం బలపాల గ్రామానికి చెందిన ఎల్లావుల ఉపేందర్‌ని తెలంగాణ యాదవ మహాసభ కురవి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నేతుల వెంకన్న యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల దిలీప్ యాదవ్, మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు పెరుగు వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేట, రాజుపేట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయుల నియామకాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వి.సిద్దు అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ బృందం ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. రమణక్కపేట, రాజుపేటలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని రమణక్కపేట ప్రభుత్వ పాఠశాలలో 90కి పైగా విద్యార్థులుంటే కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే ఉన్నారని అందులో ఒకరు ప్రధానోపాధ్యాయులు కాగా ఒక్కరితో పాఠశాల నడుస్తుందన్నారు.రాజుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడులేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, వార్షిక పరీక్షలు దగ్గరపడుతుండగా సిలబస్ పూర్తి కాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నిలిబండ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ భూక్య హేమాని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది డిశ్చార్జి కాగా శనివారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, కార్యకర్తలు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, కొడకండ్ల పట్టణఅధ్యక్షుడు రవీందర్‌తో పాటు తండాకు చెందిన ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

భారత దేశంలోని 14 కోట్ల మంది బంజారాలకు ధర్మ గురువు ఆరాధ్యుడు శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీలు తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ అని ఆత్మ గౌరవ చిహ్నాలైన పండుగలు ధర్మ గురువుల జయంతి ఉత్సవాలను సెలవు దినంగా ప్రకటించాలని, క్రిస్మస్ పండుగ, రంజాన్ పండుగతో పాటు బక్రీద్, మొహరం మిలాదున్ నబీ పండుగలకు సెలవు ఉండడంతో పాటు ఆప్షనల్ సెలవులను కల్పిస్తున్న ప్రభుత్వం అదే తరహాలోనే సేవాలాల్ మహారాజ్ జయంతి పండుగకు సెలవును ప్రకటించాలన్నారు. తెలంగాణలో 50 లక్షల జనాభా ఉన్న తమను కూడా సెలవు హక్కు కల్పించాలని కోరడం జరి గింది. ఫిబ్రవరి 15న జరిగే జయంతి ఉత్సవాలకు సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని కావున మండలంలోని గిరిజన ప్రజా ప్రతినిధులు, సంఘ బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకురాలు చిలకమ్మా, అరుణ, వనిత, జ్యోతి, బిక్కీ, రాదా, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మునిసిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు. డివిజన్ కేంద్రంలోని 15వ వార్డులో బస్టాండ్ లోపల ఉన్న చెత్తాచెదారాన్ని డోజర్ సాయంతో తొలగించామన్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వచ్చిపోయే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. అపరిశుభ్ర వాతావరణంతో వ్యాధులు ప్రబలుతాయని, ఆరోగ్యంగా ఉండేలా పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బస్టాండ్ సమీపంలో బహిరంగ ప్రదేశంలో చెత్తను వేయరాదని ఆదేశించారు. ఈ ప్రాంత ప్రజలు మున్సిపాలిటీ చెత్త సేకరణకు వచ్చే బండ్లకు తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న చెత్తాచెదారం వేయకుండా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమం నడుస్తున్నందున 18 సంవత్సరాల పైబడిన వారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే 700 మంది కంటి పరీక్షలకూ హాజరయ్యారన్నారు. ప్రతి ఒక్కరూ అన్నారం రోడ్డు, పీహెచ్‌సి సబ్‌సెంటర్ నందు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. తొర్రూరు పట్టణంలో నూతనంగా ఇల్లు నిర్మించుకోవాలనుకున్నవారు ఆన్లైన్లో ఇంటి పర్మిషన్ తీసుకున్న తర్వాతనే ఐదు ఫీట్ల సెట్ బ్యాక్ తో ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎవరైతే పర్మిషన్ లేకుండా ఇల్లు నిర్మాణం చేస్తారో వారికి ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే నిర్మాణాన్ని నిలుపుదల చేస్తామన్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాలు సెల్ఫ్ అసెస్మెంట్ చేసుకోవాలన్నారు. ఇంటి నెంబర్ కోసం మున్సిపాలిటీ ఆన్లైన్లో చూపిన విధంగా దస్తావేజులు సమర్పించి ఆన్లైన్లో అప్లై చేసుకుని ఇంటి నెంబర్ తీసుకోవాలన్నారు. ఇంటి నెంబర్ కొరకు సమాచారం తప్పుగా ఉన్నట్లయితే మున్సిపల్ రాష్ట్ర చట్టం 2019 ప్రకారం 25 రెట్లు జరిమానాతో పాటు వాస్తవ పన్ను విధించి వసూలు చేయనున్నట్లు తెలిపారు. ఇంటి యజమాని సరైన సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి ఎండీ.జాని (45) అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గొరిగె శ్రీనివాస్(45)ఇటీవల ఆకస్మికంగా మరణించగా వారి స్వగ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానన్నారు.వారితో పాటుగా నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దుసరి గణపతి, గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరాస్వామి పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, సీనియర్ నాయకు లు నర్సింగ రామకృష్ణ, జీడికల్ దేవస్థాన కమిటీ సభ్యులు కొత్తకొండ గోవర్ధన్, కాటం రాజశేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు జేగ్గం ఆనంద్, మండల పార్టీ కార్యదర్శి వంగ సతీష్, ఎంపీటీసీ సిద్దు, నవాబు పేట కోదండ రామస్వామి దేవస్థాన వర్కింగ్ కమిటీ చైర్మన్ తీగల శ్రీనివాస్, మండల మండల పార్టీ యూత్ అధ్యక్షుడు గట్టగళ్ల శ్రీహరి, మైనార్టీ నాయకులు బాబామియ, ఇమ్రాన్, రియాజ్, యువ నాయకులు కత్తి అజయ్ గారు, దామెర ప్రభాకర్, ఒరుగంటి రాజు, స్మార్ట్ వెంకట్, కడారి శ్రీకాంత్, గండి శ్రీకాంత్, జనగామ యాదగిరి, ఆశిష్ (బబ్లూ) తదితరులు పాల్గొన్నారు.





బైక్ ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మంగపేట

ద్విచక్ర వాహనాన్ని కరెంట్ స్తంభానికి ఢీ కొట్టి తీవ్రగాయాలపాలైన యువకుడు గట్టు ఆకాశ్ (25) వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి 11 గంటలకు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఆకాశ్ భార్య గట్టు సంధ్య సంక్రాంతి పండగకు మండలంలోని రమణక్కపేట తన తల్లిగారి వెళ్లింది. ఆమె తీసుకొచ్చేందుకు శుక్రవారం మధ్యాహ్నం బైక్ వెళ్ళిన క్రమంలో నర్సాపురం బోరు శివారు మూలమలుపులో వేగం అదుపు తప్పి కరెంటు స్తంభానికి ఢీ కొట్టడంతో తలకు తీవ్రగాయాలు కాగా స్థానికులు వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ నుండి ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి పాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఆకాశ్ స్థానికంగా టాటా ఏస్ ఆటోతో కిరాయిలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్న ఆకాశ్‌కు రెండేళ్లబాబు ఉన్నాడు. ఆకాశ్మృతితో సంధ్య కుటుంబం శోకసముద్రంలో ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు 2.0 కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ చిట్టిమల్ల రజిత సమ్మయ్య, పంచాయతీకార్యదర్శి బండ్ల గురుమూర్తిలు పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని బుచ్చంపేట గ్రామపంచాయతీలో ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద ప్రజలు, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారు పెద్ద పెద్ద పట్టణాలకు వెళ్లలేక కంటి సమస్యలతో బాధపడుతున్నారని వారి బాధలను గుర్తించిన ప్రభుత్వం కంటి వెలుగు పథకం ప్రారంభించి కంటి పరీక్షలు, అద్దాలు, ఆపరేషన్లు చేయిస్తున్నదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ సూపర్ వైజర్ రాంబాయి, ఏఎన్ఎం ఎర్రమ్మ, ఆప్సర బేగం, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బుర్గుల వెంకటమల్లు, ప్రధాన కార్యదర్శి మండల ఉప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కాటూరి నాగయ్య, ఎడ్ల నరేష్, మద్దెల రాజు, పల్లె లక్ష్మయ్య, భానుచందర్, బత్తుల మారయ్య, కాయిత రాధ, బల్లెం యాకమ్మ పాల్గొన్నారు.

బాలిక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-మరిపెడ

జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని మరిపెడ మండలంలోని టిఎస్ మోడల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆడపిల్లలని పుట్టనిద్దాం... చదవనిద్దాం... అనే అంశాలపై వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించడం జరిగింది. అనంతరం బాలికల ప్రాముఖ్యత గురించి పాఠశాలలో చైల్డ్‌లైన్ 1098 వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ గారు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మరిపెడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రూప్సా గారు గౌరవ అతిథులుగా చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ గారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు గారు చైల్డ్ లైన్ కౌన్సిలర్ అరుణ, మానవ అక్రమ రవాణా నిర్మూలన మండల కోఆర్డినేటర్ కళ్యాణి, విద్యార్థిని విద్యార్థులు హాజరు కావడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రూప్సా గారు మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని తల్లిదండ్రులలో ఆడ మగ అనే భేదం రాకుండా చూడాలని వారి దృష్టి చదువు పైనే ఉండాలని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేయడం జరిగింది.

వరి తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-దేవరుప్పుల

ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో వరి పైరులో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా కనబడుచున్నది. కావున క్రింది నియమాలు నివారణకు పాటించాలని ఇంచార్జి ఏవో రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కారుపోతుల బిక్షపతి వరి చేను వద్ద పరిశీలించి ఈ విధంగా తెలిపారు. పురుగు ఉధతి మామూలుగా ఉంటే ఎకరానికి 400గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ప్రొఫెనోఫస్ 400 మి.లీ.200లీటర్ల నీటితో పిచికారి చేయాలి.పురుగు ఉధతి మరి ఎక్కువగా ఉంటే లారా 400మిల్లీ లీటరు ఒక ఎకరానికి, లేదా అంప్లిగో 100 ఎం.ఎల్ లేదా అలికా 80మి. లీ ఒక్క ఎకరాకు పిచికారి చేసుకొని నివారించుకోవచ్చును.వరి పైరులో జింకు దాతు లోపం ఉంటే ఆకులు పసుపు రంగులోకి మారిపోయి కొన చివరి భాగం మడిపోయినట్లు కనిపిస్తే ఎకరానికి 1000గ్రాముల 13.0.45 ఐ ఫార్ములా -4 లేదా ఫార్ములా-7 (400గ్రాముల) కలిపి 10 రోజులలో రెండు సార్లు పిచికారి చేసి నివారించు కోవచ్చును. సలహాల కోసం సంబంధిత ఏఈవోలను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో సాగర్ రైతు కారుపోతుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అమావాస్య సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ వాసవి క్లబ్ చైర్మన్ ఉప్పల రాంబాబు ఆధ్వర్యంలో శనివారం అమ్మ నాన్నల జ్ఞాపకార్ధంగా అమావాస్య రోజును పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ టిఆర్ఎస్ లీడర్స్ బి ఆర్ ఎస్ మండల ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి రాంబాబు రవీందర్ వెంకన్న ఉప్పల నాగేశ్వరరావు వాసవి క్లబ్ బాధ్యులు ఉప్పల రాంబాబు శ్రీరంగం శ్రీనివాస్ రామిని మధు బోనగిరి సురేష్ వంగపల్లి భరత్ కుమార్ గర్రెపల్లి వెంకన్న సంకనాగయ్య గర్రెపల్లి సత్యనారాయణ దారం నాగేశ్వరరావు ఉల్లి శ్రీనివాస్ బొల్లం గణేష్ తదితరులు పాల్గొన్నారు.